






నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
19 వ వసంతంలోకి ...
రంగారెడ్డి వికారాబాద్ మేడ్చల్
బుధవారం 26 నవంబర్ 2025 పేజీలు 8




# మోగిన ఎన్నికల నగారా

- 526 పంచాయతీలు, 4,668 వార్డుస్థానాల్లో..
- 4,668 పోలింగ్ స్టేషన్లు, 7,52,259 ఓటర్లు
- జిల్లాలో అమల్లోకి ఎన్నికల కోడ్

2లో

మూడు విడతల్లో పంచాయతీ ఎన్నికలు

ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన ఈసీ

ఫస్ట్ విడతలో 174 పంచాయతీలు, 1530 వార్డు స్థానాలు
సెకండ్ విడతలో 178 పంచాయతీలు,1540 వార్డు స్థానాలు
థర్డ్ విడతలో 174 పంచాయతీలు, 1598 వార్డు స్థానాలు

**ఫేజ్-1లో..**

షాద్‌నగర్, రాజేంద్రనగర్ రెవెన్యూ డివిజన్‌లో

| మండలం | పంచాయతీలు | వార్డులు |
|---|---|---|
| కొత్తూరు | 12 | 110 |
| నందిగామ | 19 | 170 |
| కేశంపేట్ | 29 | 260 |
| కొందుర్గు | 22 | 186 |
| చౌదరిగూడ | 24 | 204 |
| ఫరూక్‌నగర్ | 47 | 410 |
| శంషాబాద్ | 21 | 190 |
| మొత్తం | 174 | 1530 |

**ఫేజ్-2లో..**

చేవెళ్ల, కందుకూరు డివిజన్‌లో..

| మండలం | పంచాయతీలు | వార్డులు |
|---|---|---|
| శంకర్‌పల్లి | 24 | 210 |
| మొయినాబాద్ | 19 | 166 |
| చేవెళ్ల | 25 | 218 |
| షాబాద్ | 41 | 352 |
| అమనగల్లు | 13 | 112 |
| కడ్తాల్ | 24 | 210 |
| తలకొండపల్లి | 32 | 272 |
| మొత్తం | 178 | 1540 |

**స్థానిక సంస్థల ఓటర్లు**

| | |
|---|---|
| పురుషులు | 3,76,823 |
| మహిళలు | 3,75,408 |
| ఇతరులు | 28 |
| మొత్తం | 7,52,259 |

**ఫేజ్-3లో..**

ఇబ్రహీంపట్నం, కందుకూరు డివిజన్‌లో..

| మండలం | పంచాయతీలు | వార్డులు |
|---|---|---|
| అబ్దుల్లాపూర్‌మెట్ | 14 | 134 |
| ఇబ్రహీంపట్నం | 14 | 144 |
| యాచారం | 24 | 232 |
| మంచాల్ | 23 | 216 |
| మాడ్గుల | 34 | 302 |
| మహేశ్వరం | 30 | 258 |
| కందుకూర్ | 35 | 312 |
| మొత్తం | 174 | 1598 |
| గ్రాండ్ టోటల్ | 526 | 668 |

**మూడు విడతల్లో ఇలా..**

ఫేజ్-1 : నవంబర్ 27 నుంచి నామినేషన్ల స్వీకరణ, డిసెంబర్ 11న పోలింగ్
ఫేజ్-2 : నవంబర్ 30 నుండి నామినేషన్ల స్వీకరణ, డిసెంబర్ 14న పోలింగ్
ఫేజ్-3 : డిసెంబర్ 3 నుండి నామినేషన్ల స్వీకరణ, డిసెంబర్ 17న పోలింగ్
పోలింగ్ సమయం : ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు



# వడ్డీ లేని రుణాలతో ఆర్థికాభివృద్ధి

ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

2లో

# మత్స్యకారులు ఆర్థికంగా ఎదగాలి



- మత్స్యకారుల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు పెద్ద మొత్తంలో చేప పిల్లల పంపిణీ
- శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్

2లో

## మేడ్చల్ నియోజకవర్గంలో పురపాలక సంఘాల విలీనం

- మేడ్చల్ సహా 27 పురపాలక సంఘాలు జీహెచ్ఎంసీ పరిధిలోకి
- క్యాబినెట్ గ్రీన్‌సిగ్నల్

2లో



# మోగిన నగారా

**రంగారెడ్డి, మేజర్ న్యూస్ (నవంబర్ 25) :** తెలంగాణలో పంచాయతీ ఎన్నికలకు నగారా మోగింది. తెలంగాణ పంచాయతీ ఎన్నికల షెడ్యూల్‌ను ఎన్నికల కమిషన్ ప్రకటించింది. డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో మూడు విడతల్లో ఈ ఎన్నికలు నిర్వహించనున్నారు. మొదటి విడత పంచాయతీ ఎన్నికలు సంబంధించి నవంబర్ 27 నుంచి నామినేషన్లను స్వీకరించనున్నారు. రెండో విడతకు నవంబర్ 30న మూడో విడతకు డిసెంబర్ 3 వ తేదీ నుంచి నామినేషన్లను స్వీకరిస్తారు. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ ప్రక్రియ జరగనుంది. పోలింగ్ జరిగిన రోజు మధ్యాహ్నం 2 గంటల తర్వాత ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. రంగారెడ్డి జిల్లాలో 21 గ్రామీణ మండలాలు, 5 రెవెన్యూ డివిజన్ల పరిధిలోని 526 గ్రామ పంచాయతీలు, 4,668 వార్డు స్థానాల్లో మూడు విడతల్లో పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. మొదటి విడతలో షాద్‌నగర్, రాజేంద్రనగర్ డివిజన్‌లో 7 మండలాల్లోని 174 పంచాయతీలు, 1530 వార్డు స్థానాల్లో నవంబర్ 27 నుంచి నామినేషన్ల స్వీకరణ, డిసెంబర్ 11న పోలింగ్ నిర్వహిస్తారు. రెండో విడతలో చేవెళ్ల, కందుకూరు రెవెన్యూ డివిజన్ల పరిధిలోని 8 మండలాలు, 178 గ్రామ పంచాయతీలు, 1540 వార్డు స్థానాల్లో ఎన్నికలు జరుగుతాయి. నవంబర్ 30 నుండి నామినేషన్ల స్వీకరణ, డిసెంబర్ 14న పోలింగ్ ఉంటుంది. మూడో విడతలో ఇబ్రహీంపట్నం, కందుకూరు రెవెన్యూ డివిజన్‌లోని 6 మండలాలు, 174 పంచాయతీలు, 1598 వార్డు స్థానాల్లో ఎన్నికలు నిర్వస్తారు. డిసెంబర్ 3 నుండి నామినేషన్ల స్వీకరణ, డిసెంబర్ 17న పోలింగ్ ఉంటుంది.

# మేడ్చల్ నియోజకవర్గంలో పురపాలక సంఘాల విలీనం

- మేడ్చల్ సహా 27 పురపాలక సంఘాలు జిహెచ్‌ఎంసీ పరిధిలోకి
- క్యాబినెట్ గ్రీన్‌సిగ్నల్







**షామీర్‌పేట, మేజర్ న్యూస్ (నవంబర్, 25):** మేడ్చల్ నియోజకవర్గ పరిధిలోని మేడ్చల్ పురపాలక సంఘాన్ని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జిహెచ్‌ఎంసీ)లో విలీనం చేసినట్టు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మంగళవారం వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 27 పురపాలక సంఘాల విలీనానికి క్యాబినెట్ ఆమోదం తెలిపిందని ఆయన తెలిపారు. మేడ్చల్ పురపాలక సంఘం జిహెచ్‌ఎంసీలో కలవడంతో, ఆ ప్రాంతంలో మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయాలని భావించిన ఆశావాహుల్లో అసంతృప్తి నెలకొంది. జిహెచ్‌ఎంసీ ఎన్నికల పోటీ తీవ్రమై ఉండటంతో, స్థానిక నాయకులు కొత్త రాజకీయ సమీకరణలపై దృష్టి సారిస్తున్నారు.

**విలీనంలో లేనందుకు మూడు పురపాలక సంఘాల్లో సంతోషం:**

ఇటీవలే కొత్తగా ఏర్పాటైన ఎల్లంపేట, అలియాబాద్, మూడుచింతలపల్లి పురపాలక సంఘాలను జిహెచ్‌ఎంసీ పరిధిలోకి విలీనం చేయకపోవడంతో, అక్కడి చైర్మన్, కౌన్సిలర్ పదవులకు పోటీ చేయదలిచిన నాయకులు ఉపశమనం వ్యక్తం చేస్తున్నారు.

# వడ్డీ లేని రుణాలతో ఆర్థికాభివృద్ధి




**రంగారెడ్డి, మేజర్ న్యూస్ (నవంబర్25) :** వడ్డీ లేని రుణాలతో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లాలోని ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో నిర్వహించిన వడ్డీలేని రుణాల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం మహిళల సంక్షేమానికి, అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తూ వ్యాపార రంగాల్లో రాణించేలా ప్రోత్సహిస్తుందన్నారు. ఇందులో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలు అందించి ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం మహిళల సంక్షేమం దృష్ట్యా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వడ్డీలేని రుణాల పథకం మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

**రూ. 4.43 కోట్ల చెక్కు పంపిణీ..**

ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని 3508 స్వయం సహాయక సంఘాల సభ్యులకు రూ. 4.43 కోట్లు వడ్డీలేని రుణాల చెక్కును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు మల్‌రెడ్డి రంగారెడ్డి, గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్‌రెడ్డి, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ కె. గురునాథ్‌రెడ్డి, ఆర్డీవో అనంతరెడ్డి, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మహిళా సమాఖ్య సభ్యులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారులు ఆర్థికంగా ఎదగాలి



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (నవంబర్ 25):** మత్స్యకారుల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు పెద్ద మొత్తంలో చేప పిల్లల పంపిణీ చేయడం జరుగుతుందని శాసన సభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. మంగళవారం మోమిన్ పేట్ మండలం నందివాగు చెరువులో చేప పిల్లల విడుదల, మండల కేంద్రంలోని రైతు వేదికలో 48 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ, దేవరంపల్లి, చక్రంపల్లి గ్రామాల్లో 3 కోట్ల వ్యయంతో కూడిన వివిధ అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాలను సభాపతి చేపట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో సభాపతి మాట్లాడుతూ... మత్స్యకారుల కుటుంబాలు కులవృత్తిని ఆధారంగా చెరువుల్లో చేపలను పట్టుకొని తమ కుటుంబాలను పోషించుకుంటాం న్నారు. మత్స్యకారులు ఆర్థికంగా ఎదగాలని సదుద్దేశంతో ప్రభుత్వం ఉచితంగా పెద్ద ఎత్తున చెరువులలో చేప పిల్లలను వదలడం జరుగుతుందని ఆయన అన్నారు. గత ప్రభుత్వాలు మత్స్యకారులను సరిగ్గా పట్టించుకోలేదని చెరువుల్లో ఎన్ని చేపలను వదిలారో కూడా లెక్కలు లేవని ఆయన అన్నారు. జిల్లాలో ఒక కోటి 29 లక్షల చేప పిల్లలను వదిలేందుకు ప్రభుత్వం నుంచి అనుమతులు రావడం జరిగిందని దీనికి కోటి 7 లక్షల రూపాయలను వెచ్చించడం జరుగుతుందని ఆయన అన్నారు. నంది వాగు చెరువులో లక్ష 92 వేల చేప పిల్లలను వదలడం జరుగుతుందని సభాపతి తెలిపారు. మత్స్య సహకార సంఘ భవనాలకు తన వంతు కృషి చేస్తానని సభాపతి హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 6 గ్యారెంటీ లతోపాటు ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తుందని సభాపతి తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేయడం జరుగుతుందని అదేవిధంగా అర్హులైన ప్రతి కుటుంబానికి సన్న బియ్యం ఇవ్వడంతో పాటు రేషన్ కార్డులు ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రతి ఆడపడుచును గౌరవించుకునే విధంగా నాణ్యమైన చీరలను అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు కడుతూనే వివిధ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు అందించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. రహదారులకు ప్రాధాన్యత కల్పిస్తూ రోడ్ల నిర్మాణానికి ఆర్ అండ్ బి ద్వారా 554 కోట్లు, పంచాయతీరాజ్ ద్వారా160 కోట్ల రూపాయలు మంజూరు చేసి పనులు మొదలు పెట్టడం జరిగిందని సభాపతి ఈ సందర్భంగా గుర్తు చేశారు. మత్స్యకార అభివృద్ధి సంస్థ చైర్మన్ మెట్టు సాయి కుమార్ మాట్లాడుతూ... మహిళా మత్స్యకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు. ప్రతి మత్స్య సహకార సంఘంలో వందకు 100 సభ్యత్వం కలిగి ఉండాలని ఆయన సూచించారు. మత్స్య సహకార సంఘంలో ఉన్న సభ్యులు అకాల మరణం చెందినట్లయితే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 7 లక్షల రూపాయల నష్టపరిహారం అందిస్తుందని ఆయన తెలిపారు. మత్స్య సహకార సంఘాలకు స్వంత భవనాలు ఉండేవిధంగా కృషి చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక అధికారి, మండల ప్రత్యేక అధికారి సదానందం, బీసీ సంక్షేమ అధికారి మాధవరెడ్డి, తహసిల్దార్ రవిందర్ , ఎంపీడీఓ సృజన, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి , నందీవాగు చెరువు చైర్మన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# విధుల్లో అలసత్వం వద్దు

● పెండింగ్ ఫైల్స్ లేకుండా సత్వరమే పరిష్కరించాలి ● వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా


ఎస్పీ కార్యాలయంలో సిబ్బందితో మాట్లాడుతున్న ఎస్పీ స్నేహ మెహ్రా



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 25): వికారాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలోని వివిధ విభాగాలను జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ కార్యాలయంలోని అడ్మినిస్ట్రేషన్, డీసీఆర్బీ స్పెషల్ బ్రాంచ్,సైబర్ క్రైమ్ తదితర విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించి, అక్కడ నిర్వహిస్తున్న రికార్డులను తనిఖీ చేశారు. విధుల్లో ఉన్న సిబ్బందితో, అధికారులతో ముఖాముఖిగా మాట్లాడి వారి పనితీరును, బాధ్యతలను అడిగి తెలుసుకున్నారు. కార్యాలయ ఆవరణను, భాద్యతగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.అనంతరం ఎస్పీ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ... విధి నిర్వహణలో ప్రతి ఒక్కరూ అంకితభావంతో పని చేయాలని సూచించారు. ముఖ్యంగా వివిధ సెక్షన్ల పరిధిలో ఉన్న ఫైల్స్ ఏవీ పెండింగ్‌లో ఉంచకూడదని, ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులు గాని, శాఖాపరమైన సమస్యలు గాని ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. అనవసరమైన జాప్యం చేయడం వల్ల ప్రజలకు ఇబ్బందులు కలుగుతాయని. ప్రతి ఫైల్ పట్ల బాధ్యతగా వ్యవహరిస్తూ, నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలన్నారు.అలాగే, జిల్లా పోలీస్ కార్యాలయంలోని అన్ని విభాగాల అధికారులు మరియు సిబ్బంది ఒకరితో ఒకరు సమన్వయం చేసుకుంటూ పని చేయాలని ఎస్పీ తెలిపినారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ పనులను వేగవంతం చేయాలని, ఎక్కడా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలని స్పష్టం చేశారు. విధుల్లో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

# స్పీకర్ నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యం

● కోడంగల్ మాత్రం వందల కోట్లతో అభివృద్ధి ● బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గోపాల్



వికారాబాద్, మేజర్‌న్యూస్ (నవంబర్ 25): కొడంగల్ నియోజకవర్గాన్ని మాత్రమే అభివృద్ధి చేస్తూ, స్పీకర్ నియోజకవర్గాన్ని గాలికి వదిలేశారని బిఆర్ఎస్ పార్టీ వికారాబాద్ పట్టణ అధ్యక్షుడు గోపాల్ అన్నారు. మంగళవారం పట్టణ అధ్యక్షుడు గోపాల్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి కేవలం కొడంగల్ మాత్రమే ముఖ్యమంత్రినా..? రాష్ట్రానికి ముఖ్యమంత్రి కదా..? అని ప్రశ్నించారు. వికారాబాద్ జిల్లాకు చెందిన ముఖ్యమంత్రి ఏనాడు జిల్లాపేరు చెప్పుకోవడం లేదని అన్నారు. కేవలం కొడంగల్ అభివృద్ధి కోసమే కృషి చేస్తున్న అయన జిల్లా అభివృద్ధి కోసం వచ్చిన నిధులను కొడంగల్ కు తీసుకెళ్తున్నారని విమర్శించారు. వికారాబాద్ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్రానికి స్పీకర్‌గా ఉన్న వికారాబాద్ అభివృద్ధి జరగడం లేదు. అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాలలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వికారాబాద్‌లో చేసిన అభివృద్ధి ఏంటో చెప్పాలన్నారు. హైదరాబాద్ కు వందల కిలోమీటర్ల దూరంలో ఉన్న మెదక్, సిద్దిపేట, సిరిసిల్ల లాంటి జిల్లాలు అభివృద్ధి చెందుతుంటే హైదరాబాద్ కు కేవలం 60 కిలోమీటర్ల దూరంలో ఉన్న వికారాబాద్ ఎందుకు అభివృద్ధి చెందడం లేదు. సీఎం, స్పీకర్ ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలో రోడ్ల దుస్థితి ఎలా ఉందో రాష్ట్రం చూస్తుందన్నారు. కావున ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ లు జిల్లాను, ముఖ్యంగా జిల్లా కేంద్రాన్ని అభివృద్ధి చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మీడియా సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు వేణు గోపాల్ రెడ్డి, దాసన్న, గయాజ్, సుభాన్ రెడ్డి, రమణ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ బోర్డు ద్వారానే కార్మికులకు నిధులు అందాలి

● మేడ్చల్ కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్మాణ కార్మిక సంఘాల ధర్నా ● వినతిపత్రం సమర్పణ



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్, 25):** భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను ప్రైవేట్ ఏజెన్సీలకు కాకుండా సంక్షేమ బోర్డు ద్వారానే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ఎదుట భవన నిర్మాణ కార్మిక సంఘాలు మంగళవారం ధర్నా నిర్వహించాయి. రాష్ట్రవ్యాప్తంగా కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు ధర్నా చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు.

ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎఐటీయూసీ ఉపాధ్యక్షులు ఉమామహేష్, ఎఐటీయూసీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, భవన నిర్మాణ కార్మిక సంఘ నాయకులు పరమేశ్వర్, హరినాథ్, సిఐటియు వెంకన్న, టీయూసీఐ ప్రవీణ్, ఐఎఫ్టీయూ యాదన్న, స్ఫూర్తి భవన నిర్మాణ సంఘం కుమార్ తదితరులు మాట్లాడారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,..1996లో భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన బోర్డు ద్వారా రుసుములు వసూలు చేసి, ప్రమాదం లేదా మరణం సంభవించినప్పుడు కార్మికులకు నేరుగా పరిహారం అందించేవారని గుర్తుచేశారు. అయితే ఇప్పుడు పథకాలను ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పగించడంతో అవినీతికి అవకాశమున్నదని, కార్మికులకు తగ్గ నిధులు అందడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. సిఎస్సి ద్వారా జరుగుతున్న హెల్త్ టెస్టులను రద్దు చేసి నేరుగా హెల్త్ కార్డులను జారీ చేయాలని, ప్రమాద బీమాను రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచాలని, 60 సంవత్సరాల పైబడిన వారికి పెన్షన్ అందించాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 15 లక్షల మంది కార్మికులను ఈ ఉద్యమం ద్వారా చైతన్యవంతం చేసి డిమాండ్ల సాధన కోసం పోరాటాలు కొనసాగిస్తామని చెప్పారు.

ధర్నా ముగిసిన తర్వాత జిల్లా కలెక్టర్ మను చౌదరికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ స్వామి, సామిల్, యాదగిరి, వెంకటరమణ, ముసలయ్య, అంజమ్మ, వంశీ, సుధాకర్, టీయూసీఐ శివబాబు, ఐఎఫ్టీయూ, సిఐటియు నాయకులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ బలోపేతం కోసం సంఘటితంగా కృషి చేస్తాం: వజ్రేష్ యాదవ్

● మంత్రి శ్రీధర్ బాబుకు మర్యాదపూర్వకంగా కృతజ్ఞతలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్, 25): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమించినందుకు తెలంగాణ రాష్ట్ర ఐటి శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జ్ దూదిళ్ల శ్రీధర్ బాబును మేడ్చల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ బీఆర్ అంబేద్కర్ భవన్ సచివాలయంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ.. మంత్రి శ్రీధర్ బాబు మార్గదర్శకత్వంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి అన్ని నియోజక వర్గ నేతల తో కలిసి కృషి చేస్తామని పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి పార్టీ నాయకులతో మన్వయంతో ముందుకు సాగుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలోఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ ,కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి,కూకట్పల్లి ఇంచార్జ్ బండి రమేష్,టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి గ్యారెడ్డి భూపతిరెడ్డి,బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిలో నిర్మించిన

# షెడ్డును కూల్చేసిన హైడ్రా





ఘట్‌కేసర్, మేజర్ న్యూస్ (నవంబర్, 25): ప్రభుత్వ భూమిలో నిర్మించిన షెడ్డును హైడ్రాధికారులు మంగళవారం కూల్చివేశారు. చౌదరిగూడ రెవెన్యూ పరిధిలోని అసైన్ భూమి సర్వే నెంబర్ 867 లో నిర్మించిన షెడ్డుపై స్థానికుల ఫిర్యాదుతో రంగంలోకి దిగిన హైడ్రాధికారులు జెసిబి సహాయం తో కూల్చివేశారు. పాత నిర్మాణానికి ఇంటి పన్ను, కరెంటు బిల్లు చెల్లిస్తున్నా మని అదే స్థలంలో షెడ్డు నిర్మాణం చేపట్టగా అన్యాయంగా కూల్చివేశారని ప్లాటు యజమాని ముద్దం ఈశ్వరయ్య ఆవేదన వ్యక్తం చేశారు. తనకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



కొడంగల్, మేజర్ న్యూస్ (నవంబరు 25): రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన కొడంగల్‌లో జరిగింది. ఎస్సై జీవీ.సత్యనారాయణ తెలిపిన వివరాల మేరకు.. దుద్యాల్ మండల పరిధిలోని చిలుముల్‌మైలారం గ్రామానికి చెందిన హన్మంతు (35) మంగళవారం పని నిమిత్తం కొడంగల్‌కు వచ్చాడు. ఈ క్రమంలో స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు హన్మంతును మహబూబ్‌నగర్ వైపు వెళ్తున్న లారీ ఢీకొట్టింది. ఈ ఘటనలో హన్మంతుకు తీవ్ర గాయాలు కావడంతో గమనించిన స్థానికులు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈ ఘటనపై మృతుడి భార్య జ్యోతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# మైసిగండిలో వైభవంగా హనుమాన్ మాలధారుల ఇరుముడులు

## కార్యక్రమానికి హాజరై పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే, మాజీ జడ్పిటిసి, నాయకులు

కడ్తాల్, మేజర్‌న్యూస్ (నవంబర్ 25): కడ్తాల్ మండలం మైసిగండిలో మంగళవారం హనుమాన్ మాలధారణ భక్తుల ఇరుముడుల కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. మద్దిమడుగు జయరాంస్వామి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్, కడ్తాల్ మాజీ జడ్పిటిసి, లంబాడహక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్‌నాయక్, పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరై ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ శ్రీరాముడికి నమ్మినబంటు హనుమాన్ అని, ఆయన మాల ధరించి భక్తి భావాన్ని చాటుకుంటున్న భక్తులను అభినందించారు. అనంతరం హనుమాన్ మాలధారణ భక్తులు ఇరుముడులతో తరలివెళ్ళారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో డైరెక్టర్ జోగు వీరయ్య, మాజీ ఎంపిటిసి మంజుల చంద్రమౌళి, మాజీ ఉపసర్పంచ్ రామకృష్ణ, వివిధ గ్రామాల నాయకులు కృష్ణయ్య, శ్రీనివాస్, రాజా, గోపాల్, కళ్యాణ్,హనుమాన్, అయ్యప్ప మాలధారణ భక్తులుపాల్గొన్నారు.



# మండలంలో సర్పంచ్‌లు, వార్డుసభ్యుల స్థానాలకు రిజర్వేషన్లు ఖరారు

- 34జి.పిలకు ఎస్సీలకు 06, ఎస్టీలకు 10, బీసిలకు 05, జనరల్ కేటగిరికి 13 స్థానాల కేటాయింపు
- 302 వార్డులకు ఎస్సీలకు 55, ఎస్టీలకు 82, బీసిలకు 44, జనరల్ కేటగిరికి 121 స్థానాలు
- 2వ సాధరణ ఎన్నికల రిజర్వేషన్ల వివరాలు వెల్లడించిన మాడ్గుల ఎంపిడిఓ విజయలక్ష్మి



ఎన్నికల అనంతరం పాలకవర్గం కొలువుదీరనున్న పంచాయతి కార్యాలయం

మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 25): తెలంగాణ 2వ సాధారణ ఎన్నికల్లో భాగంగా మాడ్గుల మండలంలో 34 గ్రామపంచాయతిలు, 302 వార్డులకు సంబంధించిన రిజర్వేషన్ల వివరాలను మంగళవారం మండలపరిషత్ అభివృద్ధి అధికారిణి విజయలక్ష్మి వెల్లడించారు. జిల్లా కలెక్టర్, ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఆమె తెలిపిన రిజర్వేషన్ల వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని 32 గ్రామపంచాయతిలకు గాను ఎస్సీ మహిళ 3, ఎస్సీ జనరల్‌కు 3 స్థానాలు, ఎస్టీ మహిళ 5, ఎస్టీ జనరల్‌కు 5 స్థానాలు, బీసి మహిళ 2 స్థానాలు, బీసి జనరల్‌కు 3 స్థానాలు కాగా జనరల్ కేటగిరిలో మహిళలకు 06, జనరల్‌కు 07 స్థానాలు రిజర్వ్ కాబడ్డాయి. మండలంలోని 34 జి.పిలలో అందుగుల, అవురుపల్లి, ఇర్విన్ జి.పిలు ఎస్సీ జనరల్‌కు, ఫిరోజ్‌నగర్, కలకొండ, నల్లజెర్వు జి.పిలు ఎస్సీ మహిళకు రిజర్వ్ కాబడ్డాయి. అదేవిధంగా గుడితాండ, జయ రాంతాండ, పకీరతాండ,కొర్రతాండ, రాందుగ్యాల ఎస్టీ జనరల్‌కు రిజర్వ్ కాగా జర్పులతాండ, కాత్రగా నితాండ, పల్లెతాండ, పల్గుతాండ, నర్సంపల్లి ఎస్టీ మహిళకు రిజర్వ్ అయ్యాయి. బీసిలకు కేటాయించబడ్డ 5 స్థానాలలో బ్రాహ్మణపల్లి, అప్పారెడ్డిపల్లి, నల్లవారిపల్లి జి.పిలు బీసి జనరల్‌కు, మాడ్గుల, నాగిల్ల జి.పిలు బీసి మహిళకు రిజర్వ్ అయ్యాయి. అదేవిధంగా 13 జనరల్ కేటగిరి స్థానాలలో కొల్కులపల్లి, కొత్తబ్రాహ్మణపల్లి, అన్నెబోయిన్‌పల్లి, అంతంపేట, కాశగూడెం, దొడ్లపహాడ్, సంద్రాల్లగడ్డతాండ జనరల్‌కు, నర్సాయపల్లి, సుద్ధపల్లి, ఆర్కపల్లి, చంద్రాయన్‌పల్లి, గిరికొత్తపల్లి, కూభ్యతాండ జి.పిలు జనరల్ మహిళకు రిజర్వ్ అయినట్లు మండలపరిషత్ అభివృద్ధి అధికారిణి విజయలక్ష్మి తెలిపారు.



సర్పంచ్, వార్డుసభ్యుల రిజర్వేషన్ల వివరాలు తెలుపుతున్న ఎంపిడిఓ విజయలక్ష్మి

మండల వ్యాప్తంగా 302 వార్డుల రిజర్వేషన్లు

మాడ్గుల మండలంలోని 34 గ్రామపంచాయతిలలో 302 వార్డులకు గాను ఎస్సీ మహిళకు 21, ఎస్సీ జనరల్‌కు 34 స్థానాలు, ఎస్టీ మహిళకు 40, ఎస్టీ జనరల్‌కు 42 స్థానాలు, బీసి మహిళకు 16 స్థానాలు, బీసి జనరల్‌కు 28 స్థానాలు, జనరల్ కేటగిరిలో మహిళలకు 55 స్థానాలు, జనరల్‌కు 66 వార్డుల స్థానాలు రిజర్వ్ అయినట్లు ఎంపిడిఓ విజయలక్ష్మి వివరించారు.

# మారుమూల గ్రామాల ప్రజలకు లయన్స్ క్లబ్ సేవలు ప్రశంసనీయం

## లయన్స్ జిల్లా గవర్నర్ డాక్టర్ మహేంద్రకుమార్‌రెడ్డి





కందుకూరు, మేజర్‌న్యూస్( నవంబర్ 25): మారుమూల గ్రామాల ప్రజలకు విస్తృతంగా లయన్స్ క్లబ్ సేవలు అందించడం ప్రశంసనీయమని లయన్స్ జిల్లా గవర్నర్ డాక్టర్ మహేంద్రకుమార్‌రెడ్డి కొనియాడారు. మంగళవారం మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో లయన్స్ క్లబ్ ఆమనుగల్లు, కందుకూరు,హైద్రాబాద్ బాలాజీ నగర్ సంయుక్త ఆధ్వర్యంలో పిడిజి లయన్స్ చెన్నకిషన్‌రెడ్డి ఆధ్వర్వర్యంలో గంగాపురం వెంకట రాజిరెడ్డి స్మార క ఉచిత మెగా వైద్య శిభిరం నిర్వహించారు. ఈసందర్భంగా మహేంద్రకుమార్‌రెడ్డి మాట్లాడుతూ...లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గ్రామాలలో అసరమున్న చోట సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని యువత తమదృష్టికి తీసుకవస్తే శిభిరాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు.చెన్నకిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. తమతండ్రి వెంకటరాజిరెడ్డి జ్ఞాపకార్ధకంగా కడ్తాల్, కందుకూరు మండల కేంద్రాలలో అంబలి వితరణ చేస్తున్నామన్నారు. శ్రీసత్యసాయిబాబ వంద సంవత్సరాల పురస్కరించుకుని అన్నదారం,దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించామని ఆయన పేర్కొన్నారు.లక్ష యాభై వేల విలువైన వైద్యసేవలు అందించామని తెలిపారు. 679 మంది ప్రజలు చికిత్సలు అందించామని,150 మంది పాఠశాల విద్యార్థులకు కంటి,దంత పరీక్షలు నిర్వహించి మందులు అందించినట్లు ఆయన పేర్కొన్నారు.కార్యక్రమంలోపిడీజీలు నటరాజన్, నరేందర్‌రెడ్డి,రాధకృష్ణ,వైఎం శ్రీధర్, జిల్లా ఫస్ట్ గవర్నర్ సురేష్, రెండవ శశికాంత్, జిల్లా క్యాబినెట్ సెక్రటరీ తాళ్ల అంజయ్య, ట్రెజరర్ రామ్‌రెడ్డి, చారీ,జనార్ధన్ రెడ్డి, లింగయ్య, మహేందర్‌రెడ్డి, అమరేందర్‌రెడ్డి, జి.లక్ష్మీనర్సింహరెడ్డి, విఠల్‌రెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు గుప్త, గోవర్ధన్‌రెడ్డి, గంప వెంకటేష్, శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, బాలకృష్ణ, ఎస్.వెంకటేష్ గౌడ్, పాషా,కృష్ణమూర్తి, రామ్‌రెడ్డి, వైద్యులు దామోదర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, చంద్రశేఖర్,కృష్ణ, శ్రీనివాస్‌రెడ్డి, హరీష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహిళల సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత : మాజీ సర్పంచ్ యెన్నం శ్రీధర్‌రెడ్డి



కేశంపేట, మేజర్‌న్యూస్ (నవంబర్ 25): రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తుందని కేశంపేట మాజీ సర్పంచ్ యెన్నం శ్రీధర్‌రెడ్డి అన్నారు. మహిళలకు ప్రభుత్వం అందజేసిన ఇందిరమ్మ చీరలను మంగళవారం ఆయన పంపిణీ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, వ్యాపారాలకు వడ్డీ లేని రుణాలు, విద్యా, ఉద్యోగాలతో పాటు అన్ని రంగాల్లో అధిక ప్రాధాన్యత కల్పిస్తూ వారి అభ్యున్నతికి కృషి చేస్తుందని తెలిపారు. చీరలు అందుకున్న మహిళలు ప్రభుత్వానికి, ఎమ్మెల్యేకు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. అధేవిధంగా మండలంలోని అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు, అధికారులు మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి విద్యావతి, మహిళ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు జూలపల్లి అనసూయమ్మ, మహిళలు పాల్గొన్నారు.

# మహిళల ఆత్మగౌరవం పెంచడమే ప్రభుత్వ లక్ష్యం

- కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అద్యక్ష, కార్యదర్శులు పల్లాటి రవీందర్, కందకట్ల ఇంద్రారెడ్డి
- నోములలో మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ



మంచాల, మేజర్ న్యూస్ (నవంబర్ 25) : మహిళల ఆత్మగౌరవం పెంచడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆ పార్టీ గ్రామశాఖ అద్యక్ష, కార్యదర్శులు పల్లాటి రవీందర్, కందకట్ల ఇంద్రారెడ్డి అన్నారు. మండలంలోని నోముల గ్రామంలో మంగళవారం మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా కోట్ల రూపాయల నిధులు ఖర్చు చేస్తుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటిని సంపూర్ణంగా అమలు చేస్తూ ప్రజల ఆదరాభిమానాలు పొందుతుందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పంపిణీ చేసిన చీరలకంటే ప్రజా ప్రభుత్వంలో ఇందిరశక్తి పేరుతో పంపిణీ చేస్తున్న చీరలు నాణ్యతగా ఉన్నాయని మహిళలు హర్షం చేసినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ ప్రత్యేకాధికారి సుధా రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సుభద్రదేవి, మాజీ సర్పంచ్ వల్లూరి ముత్యమయ్య, మాజీ ఎంపీటీసీ పల్లాటి జయానందం, గ్రామ ఉపాధ్యక్షులు దూసరి శ్రీనివాస్ గౌడ్, నాయకులు వల్లూరి ఆంజనేయులు, పల్లాటి బాలయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పల్లాటి జంగయ్య, గంట కృష్ణ, వల్లూరి కవిత, పల్లాటి శారదమ్మ, నాయకులు పాశం వెంకటేష్ గౌడ్, కసరమోని జంగయ్య, కందకట్ల జైపాల్ రెడ్డి, యంపల్ల తిరుమల్ రెడ్డి, మోకిల్ల ఉపేందర్ రెడ్డి, ఎండీ రియాజ్, మంగళారం మహేష్, పల్లాటి రమేష్, కసరమోని రాజేష్ యాదవ్, వీవోఏలు సబితా, యశోద, గీత, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి ఇందిరమ్మ చీరల పంపిణీ

## – కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కె రాములు గౌడ్



కొందుర్గు, మేజర్‌న్యూస్(నవంబర్ 25): ఇంటింటికి ఇందిరమ్మ చీరలను పంపిణి చేయడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కందుకంల రాములు గౌడ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో పాత వెలుగు కార్యాలయంలో, శివాలయం ముందర, దళితవాడలో మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాములు గౌడ్ మాట్లాడుతూ ముందుగా మహిళా సంఘంలో ఉన్న సభ్యురాళ్లందరికి ఇందిరమ్మ చీరలు ఇవ్వడం జరుగుతుందని, ఆ తరువాత తెల్ల రేషన్ కార్డు ఉండి, 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరలను అందజేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటీసీ కావలి యాదయ్య, మాజీ సర్పంచ్ బండమీది పెంటయ్య, బి నరేందర్, జిబి కృష్ణ, బి మాణయ్య, బి యాదయ్య, గంట్ల మనోహర్, రాయికంటి రామస్వామి, చేవెళ్ల కృష్ణయ్య, తీగలపల్లి గోపాల్, సిర్ప మల్లయ్య, మంగలి అనిల్, ఎం మల్లేష్, కె దశరథ, కె ప్రవీణ్, కె సుధాకర్, కె మహేందర్, అశోక్, పంచాయితీ కార్యదర్శి సురేఖ, అనిత తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఎదుగుదలకు ప్రభుత్వ చేయూత



- చీఫ్ విప్ డా.పట్నం మహేందర్ రెడ్డి
- 3120 మహిళా సంఘాలకు రూ.2.33 కోట్ల వడ్డీలేని రుణాల పంపిణీ

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి/శామిర్ పేట, మేజర్ న్యూస్ (నవంబర్ 25) :** ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకంలో మహిళలను భాగస్వాములను చేయడమే కాకుండా వారికి ఆర్థిక బలం అందించేందుకు వడ్డీలేని రుణాలను అందిస్తున్నామని శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్. పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని శామీర్‌పేట్ మండలంలోని అలియబాద్ శుభం కన్వెన్షన్ హాల్లో మేడ్చల్ నియోజకవర్గానికి చెందిన 3,120 మహిళా సంఘాల సభ్యులకు రూ.2 కోట్లు 33 లక్షల వడ్డీలేని రుణాలను పంపిణీ చేసే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి చెక్కుల పంపిణీ ద్వారా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, జిల్లా కలెక్టర్ మను చౌదరి, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఐ కమిషన్ సభ్యులు భీమిడి జైపాల్ రెడ్డి, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు యార్లగడ్డ అజయలక్ష్మి తదితరులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ,...

మహిళలు విద్యావంతులైతే వారి పిల్లలు, కుటుంబాలు, సమాజం అభివృద్ధి చెందుతాయన్నారు. అందుకోసం ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను ఏర్పాటు చేసి పాఠశాలల్లో మౌలిక వసతులను కల్పించిన విషయాన్ని గుర్తుచేశారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించేలా ప్రభుత్వం అవసరమైన సౌకర్యాలం అందిస్తున్నదని, అవకాశాలను వినియోగించుకొని రాజకీయాల్లో ఎదగాలని సూచించారు.





ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి మాట్లాడుతూ,...

మహిళలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం, దేశం ముందుకు సాగుతుందని చెప్పారు. ఇంటి పనులు, వంట పనులతో పాటు ఆర్థిక వ్యవహారాలలో ముందుకు రావాలని సూచించారు. మహిళలు సైనికుల్లా కష్టపడి పనిచేస్తారని అభినందించారు.

జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి మాట్లాడుతూ,...

ప్రభుత్వ ప్రణాళికల్లో మహిళలే కేంద్రబిందువు అన్నారు. మహిళా సంఘాలలో సభ్యులుగా కొనసాగడం వారి నిబద్ధతకు నిదర్శనమని తెలిపారు. సమస్యలు ఎదురైనప్పుడు వెనక్కు తగ్గకుండా ధైర్యంగా ముందుకు సాగాలని సూచించారు. మహిళలు తమ ఉత్పత్తులను మెరుగుపరుచుకొని ప్రపంచ మార్కెట్లలో పోటీ పడాలని పిలుపునిచ్చారు.

ప్రారంభంలో తెలంగాణ సాంస్కృతిక బృందం పాడిన పాటలు ప్రేక్షకులను అలరించాయి.

ఈ కార్యక్రమంలో కీసర ఆర్డీఓ ఉపేందర్ రెడ్డి, డీఆర్డీఓ సాంబశివరావు,శమీర్పేట ఎమ్మార్వో, హజ్ కమిటీ మెంబర్ మహమ్మద్ ముజీబ్, మేడ్చల్ నియోజకవర్గ బి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, అలియాబాద్-మూడు చింతలపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంకి రమేష్, దోసకాయల వెంకటేష్, మాజీ ప్రజా ప్రతినిధులు, డ్వాక్రా సంఘాల మహిళలు పాల్గొన్నారు.

# వయోవృద్ధుల గౌరవం ప్రతి కుటుంబ బాధ్యత




- అదనపు కలెక్టర్ రాధిక గుప్తా
- వృద్ధుల నిరాదరణపై చట్టం కఠినం
- టోల్ ఫ్రీ నం.14567కు ఫిర్యాదు చేయండి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్, 25):** మహిళ, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లోని ప్రజావాణి సమావేశ మందిరంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.



ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా మాట్లాడుతూ,.. "తల్లితండ్రులు మరియు వయోవృద్ధుల పోషణ, సంక్షేమ చట్టం%-%2007" ప్రకారం ప్రభుత్వం వృద్ధులకు కల్పిస్తున్న రక్షణ, హక్కులపై ప్రతి కుటుంబానికి అవగాహన ఉండాలని సూచించారు.

తల్లితండ్రులు మరియు వృద్ధులను గౌరవించి చూసుకోవడం ప్రతి కుమారుడు, కుమార్తె యొక్క నైతిక, చట్టపరమైన బాధ్యత అని పేర్కొన్నారు. వృద్ధులను నిరాదరణకు గురి చేసే వారిపై జరిమానా మరియు శిక్షలు తప్పవని ఆమె హెచ్చరించారు. అంతకు ముందు వయోవృద్ధులకు ఆమె శుభాకాంక్షలు తెలియజేశారు.



తదుపరి జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారిణి శారద మాట్లాడుతూ,... వయోవృద్ధుల పోషణ మరియు సంక్షేమ చట్టం ప్రకారం ప్రతి రెవెన్యూ డివిజన్‌కు రెవెన్యూ డివిజనల్ అధికారి చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారని తెలిపారు.

వయోవృద్ధులు ఎవరైనా నిరాదరణకు గురైతే టోల్ ఫ్రీ నం. 14567 కు ఫోన్ చేసి తమ సమస్యలను తెలియజేయవచ్చని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సీడీపీవోలు, సీనియర్ సిటిజన్ అసోసియేషన్ సభ్యులు, ఓల్డ్ ఏజ్ హోమ్స్ ప్రతినిధులు, సంక్షేమ శాఖ సిబ్బంది, డీసీపీయూ యూనిట్, సీనియర్ సిటిజన్లు మరియు ఇతరులు పాల్గొన్నారు.



చెకుముకి సైన్స్ సంబరాలు-2025 జిల్లా స్థాయీ సెరినిటి పాఠశాల విద్యార్థులు భాగ్య శ్రీ (10వ),కృష్ణ చైతన్య(9వ), త్రిలోచన్(8వ)లు ఎంపి కైయ్యారు. ఈమేరకు వారిని పాఠశాల కరెస్పాండెంట్ నోముల జంగిరెడ్డి అబినందించారు... కీసర,మేజర్ న్యూస్:

## తాండూరులో ఘనంగా జరుపుకున్న సునీత రెడ్డి జన్మదిన వేడుకలు

- ఆసుపత్రిలో అల్పాహారం అందించిన పార్టీ శ్రేణులు



తాండూరు, మేజర్ న్యూస్ (నవంబర్ 25)వికారాబాద్ జిల్లా పరిషత్ మాజీ చెర్మన్, మరియు మల్కాజీ గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీమతి పట్నం సునీత మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం నాడు తాండూరులో ఆ పార్టీ శ్రేణులు, అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. తాండూరు పట్టణంలోని జిల్లా స్థాయి ప్రభుత్వఅస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు, వారి సహాయకులకు అల్పాహారం ను అందించారు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు, సునీతమ్మ అభిమానులైన బేర్కెట్ రఘు, భగవాన్, శివానంద్, పునీత్ కుమార్, అయూబ్ ఖాన్, జగదీష్, అంబ్రేష్, కాంతు, సిరాజ్, నర్సింహా, తదితరులు పాల్గొన్నారు.

## మహిళల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం...



**దౌల్తాబాద్ ,మేజర్ న్యూస్(నవంబర్ 25):**

మండలంలోని చల్లాపూర్ గ్రామంలో ఇందిరమ్మ చీరలు మహిళ సంఘాల ఆధ్వర్యంలో మాజీ ఎంపీపీ పటేల్ విజయ్ కుమార్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల సంక్షేమ ప్రభుత్వ ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం తరపున ఆడబిడ్డలకు చీర పెట్టి గౌరవించాలని భావించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారాధ్యంలో ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో కోటి మంది ఆడబిడ్డలకు కోటి చీరలు పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.మహిళా సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి మహిళా సంఘాలను బలోపేతం చేయాలని ప్రభుత్వం ఏర్పాటైన మొదటి రోజు నుంచి కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని సంకల్పించుకున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పటేల్ విజయ్ కుమార్. మాజీ సర్పంచ్ శరణయ్య మాజీ జడ్పిటిసి పకీరప్ప. కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు రాజప్ప. ఎర్ర రాజప్ప. కాంగ్రెస్ పార్టీ గ్రామ ఉపాధ్యక్షులు శ్యామప్ప.ఏబీఎన్ రిపోర్టర్ హనుమంతు. అల్లపురం రమేష్. డీలర్ వెంకటప్ప.రాజ్ న్యూస్ రీపోటర్ నల్గొండ చంద్రశేఖర్.యు నర్సింలు. సుంకరి మల్లేష్.కె నరేష్.సొండే ఆశప్ప.యు దేవేందర్.మాల రాములు. మాజీ వార్డ్ మెంబెర్ సి మహేష్.ఆర్ మహేష్.గడ్డం రాములు.చింతకాయల కురుమూర్తి.కె రాజు.కోస్గి రమేష్.సిసి హరి నారాయణ. వివో పటేల్ శ్రీనివాస్. మహిళా సంఘాల అధ్యక్షులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డుపై స్పీడ్ బ్రేకర్లు వేయాలి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 25):చేవెళ్ల గ్రామానికి వెళ్లే సీసీ రోడ్డుపై స్పీడ్ బ్రేకర్లు వేయాలని బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి, యువనాయకులు డా.మల్గారి వైభవ్‌రెడ్డిలు డిమాండ్ చేశారు. స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని మున్సిపల్ కార్యాలయం మేనేజర్ రాఘువేందర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... చేవెళ్ల గ్రామానికి వెళ్లే ప్రధానమార్గంలో ఉన్న సీసీ రోడ్డుపై స్పీడ్ బ్రేకర్లు అవసరమని, మోడల్ స్కూల్, ప్రభుత్వ బాలుర, బాలికల, ఎస్సీ వసతి గృహాలు, విద్యసంస్థలకు వెళ్లే వందలాది మంది విద్యార్థులు రాకపోకలు సాగిస్తున్నారన్నారు. వృద్దులు సైతం పోస్టాఫీస్ వద్ద ఫించన్ డబ్బుల కోసం ఇదేదారిని వినియోగిస్తున్నారన్నారు. రెండు సినిమా థియోటర్లు, ప్రతి గురువారం సంతా ఉంటుందని తెలిపారు. ప్రజల రాకపోకలతో రద్దీగా ఉండే రోడ్డుపై స్పీడ్ బ్రేకర్లు లేకపోవడం వల్ల వాహనదారులు స్పీడ్‌గా వెళ్తున్నారని, ప్రమాదాలు జరగకముందే స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు శర్వలింగం, ఇంద్రాసేనారెడ్డి, ఆశోక్, మధుసూదన్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, చాకలి శ్రీనివాస్, గణేష్, కరుణాకర్, రాజు, బీరప్ప, వెంకటేష్, జయసింహారెడ్డి, యాదయ్య తదితరులు ఉన్నారు.

# మహిళలను ఆకట్టుకున్న ప్రజాపాలన ఇందిరమ్మ చీరలు

### వెంకమ్మగూడలో మహిళలకు ఇందిరామహిళాశక్తి చీరలు పంపిణీ చేసిన మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు





నందిగామ, మేజర్‌న్యూస్ (నవంబర్ 25): ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రజాపాలనలో భాగంగా ఇందిరామహిళాశక్తి పథకం ద్వారా పంపిణీ చేసిన చీరలు మహిళల మనసును అమితంగా ఆకట్టుకున్నాయి. ఈ మేరకు షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సూచనల మేరకు మంగళవారం నందిగామ మండలం వెంకమ్మగూడలో మాజీ ఎంపిపి ప్రియాంక, మాజీ సర్పంచ్ బుయ్యని రజనీతవీరేందర్‌గౌడ్, సింగిల్‌విండో చైర్మన్ గొల్లపల్లి అశోక్, మాజీ ప్రజాప్రతినిధులతో పాటు కాంగ్రెస్ నాయకులు గుండాల సాములయ్యతో కలిసి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సరఫరా అయిన ఇందిరామహిళాశక్తి చీరలను మహిళలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ ప్రభుత్వం పంపిణీ చేసిన చీరలు గతంలో కంటే చాలా బాగున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు, నాయకులు చిర్ర నర్సింహులు, గుండాల వేణుగోపాల్, వడ్డే శ్రీను, మాధవులు, దేవేందర్, వేపూర్ శ్రీకాంత్, వడ్డే కృష్ణ, బండ గణేష్, సురేష్, బుయ్యని శివ, మహిళా సంఘాల సభ్యురాండ్లు తదితరులు పాల్గొన్నారు.

# ధూప దీప నైవేద్య పథకంతో అర్చకులను ఆదుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం

★కొల్కులపల్లి దుర్గమ్మ దేవాలయ పూజారిగా నియమితులైన మల్లోజు శంకర్‌కు దేవాదాయ ధర్మాదాయశాఖ కమీషనర్‌చే జారీచేయబడ్డ ఉత్తర్వు ప్రతిని అందజేసిన ఏఎమ్‌సి మాజీ చైర్మన్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 25): తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావ అనంతరం పదేండ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో కనీస గుర్తింపుకు నోచుకోని దేవాలయాల అర్చక, ఉద్యోగులను నేటి కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం ధూప దీప నైవేద్య పథకం ద్వారా ఆదుకుంటున్నదని మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి అన్నారు. ధూపదీప నైవేద్య పథకంలో భాగంగా కొల్కులపల్లి దుర్గామాత దేవాలయానికి అర్చకులుగా గ్రామానికి చెందిన మల్లోజు శంకర్‌ను నియమిస్తూ తెలంగాణ ప్రిన్సిపల్ సెక్రెటరి, దేవాదాయ ధర్మాదాయ శాఖ కమీషనర్ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని ఆయన వివరించారు. ఈమేరకు మంగళవారం మల్లోజు శంకర్‌కు దేవాదాయధర్మాదాయ శాఖ కమీషనర్ జారీ చేసిన ఉత్తర్వు ప్రతిని ఏఎమ్‌సి మాజీ చైర్మన్ అందజేసి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ధూప దీప, నైవేద్య పథకం ద్వారా ఆలయ అర్చకుడికి 6 వేల రూపాయల గౌరవ వేతనంతో పాటు 4వేల రూపాయలు ధూప, దీప, నైవేద్య నిర్వాహణకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. కొల్కులపల్లి దుర్గామాత ఆలయాన్ని దేవాదాయ ధర్మాదాయశాఖ అధికారులు గుర్తించి అర్చకుడిని నియమించడం ఆనందకరమని బికెఆర్ వివరించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు గాదమోని చంద్రశేఖర్‌గౌడ్, జెనిగెల దుర్గాప్రసాద్ యాదవ్ తదితరులు ఉన్నారు.

# నాణ్యతాప్రమాణాలు పాటించని బీటిరోడ్డు కాంట్రాక్టర్‌పై చర్యలు చేపట్టాలి

- మక్తమాధారం నుండి నేదునూర్ రహదారిపై నూతనంగా నిర్మించిన 15రోజుల్లోనే కంకరతేలిన బిటిరోడ్డు
- నాసిరకం, నాణ్యతా ప్రమాణాలు పాటించని కాంట్రాక్టర్‌పై అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలి
- బీటిరోడ్డు దెబ్బతినడం పట్ల బీజెపి దళితమోర్చా జిల్లా ఉపాధ్యక్షులు నింగ్యారి యాదగిరి మండిపాటు

కడ్తాల్, మేజర్‌న్యూస్ (నవంబర్ 25): కడ్తాల్ మండలం మక్తమాధారం నుండి నేదునూర్ వెళ్ళే రహదారిలో 1.4 కిలోమీటర్ల మేర గత 15రోజుల కిందటే నిర్మించిన బీటిరోడ్డు కాంట్రాక్టర్ నాసిరకం పనులు చేపట్టడం మూలంగా పలుచోట్ల దెబ్బతిని, కంకర తేలినా సంబంధితశాఖల అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని భారతీయ జనతాపార్టీ దళితమోర్చా జిల్లా ఉపాధ్యక్షులు, మక్తమాధారం మాజీ వార్డుసభ్యులు నింగ్యారి యాదగిరి ప్రశ్నించారు. ఈ బిటిరోడ్డు నిర్మాణం కొరకు పలుమార్లు జిల్లా, మండల అధికారులు మొదలు ఎమ్మెల్యేను కలిసి విన్నపించగా కాంట్రాక్టర్ మాత్రం బీటిరోడ్డును ఆదర బాదరగా నిర్మించి చేతులు దులుపుకున్నట్లు ఆయన విమర్శించారు. ఈ మేరకు మంగళవారం ఆయన మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ దెబ్బతిన్న బిటిరోడ్డు వివరాలు వెల్లడిస్తూ సంబంధితశాఖల అధికారులు వెంటనే స్పందించి మక్తమాధారం నుండి నేదునూర్ రహదారిలో నూతనంగా నిర్మించిన బిటిరోడ్డును పరిశీలించి నాసిరకం పనులు చేపట్టిన కాంట్రాక్టర్‌పై చర్యలు చేపట్టడంతో పాటు ప్రజాధనాన్ని సంరక్షించాలని నింగ్యారి కోరారు.



## ఆడపడుచులకు ప్రభుత్వ కానుకగా ఇందిరమ్మ చీరలు

★కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు ఈర్లపల్లి శ్రీకాంత్‌రెడ్డి





కందుకూరు, మేజర్‌న్యూస్(నవంబర్ 25):సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ తరపున ఆడపడుచులకు కానుగా ఇందిరమ్మ చీరలు అందిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు ఈర్లపల్లి శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని అగర్‌మియాగూడలో మహిళా శక్తి ఇందిరమ్మ చీరలు పంపిణీ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మదన్‌పాల్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్‌రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వం నాణ్యమైన చీరలు ఆడపడులకు అందించి వారి ఆత్మగౌరవాన్ని నిలిపారని అన్నారు. అర్హులైన ప్రతి మహిళకు ప్రభుత్వం చీరలు అందిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు దిలిప్‌రెడ్డి,రెడ్డి సంఘం ప్రెసిడెంట్ కిరణ్‌కుమార్‌రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు శశికళ, నర్సింహ, శ్రీధర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, మహిళలు పాల్గొన్నారు.

★బేగంపేట్‌లో మహిళ శక్తి ఇందిరమ్మ చీరలు: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి మహిళ శక్తి ఇందిరమ్మ చీరల పంపిణీ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు దంతోజు జ్ఞానేశ్వర్,నాయకులు జాపాల బలరామ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు జాపాల సంధ్య, డి.అలివేలు, గ్రామ సమాఖ్య సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

## మహిళల ఆత్మగౌరవానికి ప్రతీకగా ఇందిరమ్మ చీరలు

### మార్కెట్ కమిటీ డైరెక్టర్ కంబాలపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్(నవంబర్ 25): మహిళల ఆత్మగౌరవానికి ప్రతీకగా ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయడం జరుగుతుందని మార్కెట్ కమిటీ డైరెక్టర్ కంబాలపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. మహిళల గౌరవాన్ని ఇనుమడింపజేసేల రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గం ఇంచార్జ్ ఆదేశాల మేరకు మంగళవారం మండలంలోని సరస్వతిగూడ గ్రామంలో ఇందిరమ్మ చీరల పంపిణీ చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం తీసుకొస్తున్న పథకాలలో ఇందిరమ్మ చీరలు అని గుర్తు చేశారు.సామాజికన్యాయం కోసం ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని ఆమె అన్నారు.18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళ కు బతుకమ్మ చీరలు పంపిణీ చేయడం జరిగిందన్నారు.కార్యక్రమంలోఇందిరమ్మ కమిటీ సభ్యులు మాదర మోని ప్రసన్న,కాల్వ యశోద, భూసరమోని యాదగిరి, కంబాలపల్లి పాండురంగారెడ్డి, గుల్వి బాబయ్య, మాజీ సర్పంచ్ బూసరమోని యాదయ్య, సీనియర్ నాయకులు గోపిరెడ్డి సత్యనారాయణరెడ్డి, కాల్వ శ్రీనివాస్, బి.మల్లేష్, అల్వాల మహేందర్, కాల్వ వంశీ, కె.ఇంద్రసేన,బి.మహేందర్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను మహరాజులు చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

- తట్టెపల్లి పీఏసీఎస్ డైరక్టర్ – జిల్లా యువనాయకుడు
- రుద్రారం మహిపాల్‌రెడ్డి – ఉప్పరి మల్లెశం

పెద్దేముల్,మేజర్ న్యూస్ (నవంబర్ 25)ః

మహిళలను మహరాజులు చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని తట్టెపల్లి పీఏసీఎస్ డైరక్టర్, జిల్లా యువనాయకుడు రుద్రారం మహిపాల్‌రెడ్డి – ఉప్పరి మల్లెశంలు అన్నారు. మంగళవారం పెద్దేముల్ మండల నర్సపూర్ గ్రామంలో ఇందిరమ్మ చీరలు పంపిని చేశారు. ఈ సందర్భంగా మల్లెశం, మైపాల్‌రెడ్డిలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరలు అందచేయడం జరుగుతుందన్నారు. గ్రామాలల్లో ఇందిరమ్మ చీరలు సకాలంలో ఆలస్యం అయిన తప్పకుండా అందచేస్తామన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణి చేయడంతో పాటు చీరలు అందచేయడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పాలనను ప్రతి ఒక్కరు ఆశిర్వదించాలని కోరారు.ఆర్థిక పరిస్థితి బాగులేకున్న ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యాంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం



జరుగుతుందన్నారు.ప్రతి మహిళలకు నాణ్యమైన చీరలు అందిచాలని ప్రభుత్వం సంకల్పించిదన్నారు. సీఎం రేవంతురెడ్డి ఏ పథకం తీసుకోచ్చిన అతివలకు పెద్ద పీఠం వేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో మహిళల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు.సీఎం రేవంతురెడ్డి మహిళ, ఇందిరా శక్తి సంఘాలకు భలోపేతం చేస్తుందన్నారు, వ్యాపార సంఘాల్లో ముందుకు తీసుకెళుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో వీరేశం, సీసీ మాణిక్‌రెడ్డి, కార్యదర్శి ఆనందంతో పాటు తదితరులు పాల్గోన్నారు.

## ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి



**దౌల్తాబాద్ మేజర్ న్యూస్.:** మండల కేంద్రంలో మహిళా సంఘం ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరల పంపిణీ చేసిన వెంకటరెడ్డి.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు సముచిత స్థానం కల్పిస్తున్నట్లు తెలిపారు. మహిళా సంఘాల ద్వారా మహిళలను కోటీశ్వరులను చేసే సంక్షేమ పథకాలను ప్రారంభించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి.మాజీ ఎంపిటిసి మంజుల దస్తప్ప.మాజీ సరోజ కృష్ణ.సిసి గోపాల్.సిసి జయమ్మ.వెంకటప్ప తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణ
# సైబర్ భద్రతపై దృష్టి పెట్టాలి

- ప్రజలకు మెరుగైన సేవాలు అందించాలి
- పెద్దేముల్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన డీఏస్పీ నర్సింగ్ యాదయ్య



సిబ్బందితో మాట్లాడుతున్న డీఏస్పీ నర్సింగ్ యాదయ్య

పెద్దేముల్,మేజర్ న్యూస్ (నవంబర్ 25)ః

నేరాల నియంత్రణ, సైబర్ భద్రతపై, మహిళ భద్రత ,నేరాల నియంత్రణకు తీసుకోవలసి చర్యలపై దృష్టి పెట్టాలని తాండూరు డీఏస్పీ నర్సింగ్ యాదయ్య అన్నారు. మంగళవారం పెద్దేముల్ పోలీస్ స్టేషన్‌ను తాండూరు డీఏస్పీ నర్సింగ్ యాదయ్య, తాండూరు రూరల్ సీఐ (సర్కిల్ ఇన్స్‌పెక్టర్) ప్రవీన్‌కుమాం రెడ్డిలు సందర్శించారు. అనంతరం రికార్డులను, పోలీస్ స్టేషన్ పనితీరును, పెండింగ్ కేసులను పరిశీలించారు. ఈ సందర్భంగా డీఏస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ వచ్చె ప్రతి పిర్యాదు దారున్ని మర్యాదంగా మాట్టాడి వారి సమస్యలు పరిష్కరించేల చుడాల న్నారు. నేరాల నివారణకు తీసుకోవలసిన చర్యలు, రాత్రి పహరా విధులు, మహిళ భద్రత, యువతలో నేరాల నియంత్రణ, సైబర్ భద్రతలపై దృష్టి పెట్టాలన్నారు.అదేవిదంగా స్టేషన్‌కు వచ్చె ప్రజలు ఎదుర్కునే సమస్యలను స్వయంగా వినిపించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పెండింగ్‌లో ఉన్న ఫైల్‌లను వెంటనే పరిష్కరించాలన్నారు. వారితో పాటు పెద్దేముల్ ఎస్ఐ శంకర్ తదితరులు పాల్గోన్నారు.



పెద్దేముల్ పోలీస్ స్టేషన్‌లో రికార్డులు పరిశీలిస్తున్న డీఏస్పీ నర్సింగ్ యాదయ్య

## బడీడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలి

- సీఆర్పీ గాంగ్యనాయక్



**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (నవంబర్ 25):** బడిడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని సిఆర్పి గాంగ్య నాయక్ అన్నారు. కుల్కచర్ల మండల పరిధిలోని గోప్యనాయక్ తాండాలో బడిబయట ఉన్న పిల్లలను గుర్తించడానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వప్నతో కలిసి ఇంటింటికీ తిరిగి ఓఎస్సీ సర్వే చేయడం జరిగింది. గ్రామంలో ఉన్న పిల్లల తల్లిదండ్రులతో, పెద్దలతో మాట్లాడి చదువు ప్రాధాన్యత గురించి అవగాహన కల్పించారు. పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపాలని, చదువుతోనే సమాజంలో ప్రత్యేక గుర్తింపు ఉంటుందని గాంగ్యనాయక్ పేర్కొన్నారు.

# ధూమపానానికి దూరంగా ఉండాలి

- డాక్టర్ కంభంపాటి శైలజ
- మెడిసిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ..

శామీర్ పేట,మేజర్ న్యూస్(నవంబర్ 25):

ధూమపానానికి దూరంగా ఉండాలని మెడిసిటి హాస్పిటల్ ప్రొఫెసర్ డాక్టర్ కంభంపాటి శైలజ అన్నారు. మంగళవారం మెడిసిటీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులు అలియాబాద్ మున్సిపాలిటీ కేంద్రంలో ధూమపానం వల్ల కలిగే దుష్పలితాలను ప్లకార్డులను ప్రదర్శిస్తూ సుమారు 150 మంది విద్యార్థులు ఇంటింటికి తిరుగుతూ పొగాకును వదిలిపెట్టాలని చూచిస్తూ నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అలియాబాద్ మున్సిపాలిటీ కార్యాలయం వద్ద ప్రజల కోసం ప్రత్యేకంగా అవగాహన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కంభంపాటి శైలజ మాట్లాడుతూ,ధూమపాన వల్ల ఎన్నో రకాల ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని, ధూమపానం సేవించే వారి ఊపిరితిత్తులు త్వరగా పాడవుతాయని, వాటి శక్తి




తగ్గి ఊపిరి పీల్చుకోవడం ఇబ్బందిగా మారుతుందని, అది చివరకు ప్రాణాంతకంగా మారుతుంది అన్నారు. ఊపిరితిత్తులకు సంబంధించిన శ్వాస పీల్చుకోపోవడంలో ఇబ్బంది ఏర్పడిన ఇన్ఫెక్షన్ వచ్చిన నిర్లక్ష్యం చేయకుండా వైద్యులు సంప్రదించాలని సూచించారు. ఎలాంటి ఇబ్బందులు వచ్చినా మెడిసిటి హాస్పిటల్ లో ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఏ రాకేష్ రెడ్డి, అలియాబాద్ మాజీ సర్పంచ్ గుర్క కుమార్ యాదవ్, బండి రాంరెడ్డి, మున్సిపాలిటీ అధికారులు సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి...

మండల వైద్యాధికారి కిరణ్ కుమార్ గౌడ్



**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (నవంబర్ 25)**

విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని మండల వైద్యాధికారి కిరణ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం కుల్కచర్ల మండల పరిధిలోని రాంపూర్ బాలికల ఆశ్రమ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని గురించి అడిగి తెలుసుకున్నారు. శీతాకాలం సమీపించడంతో రోగాల బారిన పడే అవకాశం ఉందని కావున పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యమిస్తూ వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ వెంకటయ్య, ప్రిన్సిపల్ సబితా తదితరులు ఉన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన తహసిల్దార్ గాయత్రి

**దౌల్తాబాద్ మేజర్ న్యూస్.** మండలంలోని తహసిల్దార్ కార్యాలయంలో లబ్ధిదా రులకు 18 కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు షాది ముబారక్పంపిణీ చేశా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నుండి పెళ్లి చేసుకున్న ప్రతి మహిళా కుటుంబానికి లక్ష రూపాయలు కళ్యాణ లక్ష్మి రూపంలో చెక్కును అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వెంకటరెడ్డి మాజీ ఎంపిటిసి మంజుల దస్తప్ప మాజీ సర్పంచ్ లు తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది వివిధ గ్రామాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# భవన నిర్మాణ కార్మికులు ప్రభుత్వం అందిస్తున్న ఫలాలను పొందాలి

### జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 25):** జిల్లా కార్మిక శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు తరఫున 10 రోజుల పాటు నిర్వహించనున్న "అవగాహన సదస్సులు సామాజిక భద్రత పథకాలు" కార్యక్రమ గోడపత్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ... నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం అందిస్తున్న ప్రయోజనాలు పొందడానికి బిఓసిడబ్ల్యు రిజిస్ట్రేషన్ -రీన్యువల్ తప్పనిసరి అని తెలిపారు. భవన మరియు ఇతర నిర్మాణ కార్మికులు అందరూ నమోదు చేసుకోవాలని సూచించారు. వచ్చే నెల మూడవ తేది వరకు ఈవగాహన కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. నిర్మాణ కార్మికులు అందరూపాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ హర్ష చౌదరి, అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, వికారాబాద్ జిల్లా కార్మిక శాఖ సహాయ కమిషనర్ బి. వాల్య, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ వికారాబాద్ యాదయ్య, అంకిత స్వచ్ఛంద సంస్థ ప్రకాష్ కుమార్ పాల్గొన్నారు.





# అదనపు గదుల నిర్మాణానికి చర్యలు

- విద్యార్థుల సమస్యలు పరిష్కరిస్తాం: కలెక్టర్ మను చౌదరి
- ఉప్పల్ జెడ్పిహెచ్ఎస్‌లో డిగ్రీ కాలేజీ పరిస్థితులు పరిశీలించిన జిల్లా కలెక్టర్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్(నవంబర్,25): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉప్పల్ జెడ్పిహెచ్ఎస్ స్కూల్ ప్రాంగణంలో పనిచేస్తున్న ప్రభుత్వ డిగ్రీ కాలేజీని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కాలేజీలో ఎదురవుతున్న సమస్యలను వివరంగా తెలుసుకున్నారు.

కాలేజీలో మొత్తం 450 మంది విద్యార్థులు చదువుతున్నప్పటికీ కేవలం ఐదు గదులలోనే రెండు పూటలా క్లాసులు నిర్వహించడం వల్ల విద్యార్థులకు తీవ్ర అసౌకర్యం కలుగుతున్నదని ప్రిన్సిపల్ సమాచారం అందించారు. దీనిపై స్పందించిన కలెక్టర్, అదనపు గదుల నిర్మాణంపై ఇంజనీరింగ్ వింగ్‌తో తనిఖీ చేయించి అవసరమైన నిధులు కేటాయించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే బాత్రూములు కూడా అవసరమని ప్రిన్సిపల్ కోరగా, దీనిపై కూడా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

అదేవిధంగా జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్ హెడ్మాస్టర్ పాఠశాలకు అదనపు గదులు, డైనింగ్ హాల్ ఏర్పాటు అవసరమని కోరగా, ప్రతిపాదనలు పంపితే పరిశీలించి మంజూరు చేస్తామని కలెక్టర్ సూచించారు.

ఈ సందర్భంగా కాలేజ్ వాచ్‌మన్ తనకు సరిపడే జీతం అందక ఇబ్బందులు ఎదురవుతున్నట్లు వినతిపత్రం అందజేయగా, పరిశీలించి తగిన నిర్ణయం తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ విజయ్, ఫ్యాకల్టీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు రుణాలు

### -చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య



**చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 25):** మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మహిళ సంఘాలకు వడ్డీలేని రుణాలు అందిస్తుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. మున్సిపల్ కేంద్రంలోని కేజీఆర్ గార్డెన్‌లో మంగళవారం చేవెళ్ల, మొయినాబాద్, శంకర్‌పల్లి, షాబాద్ మండలాల్లోని 3వేల245 మహిళా సంఘాలకు రూ.3కోట్ల69లక్షల21వేల762లు వడ్డీలేని రుణాల చెక్కులను జిల్లా గ్రంథాలయ చైర్మెన్ ఎలుగంటి మధుసూదన్‌రెడ్డితో కలిసి అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....ప్రతి మహిళను కోటిశ్వరులు చేయలన్నదే సీఎం రేవంత్‌రెడ్డి ఉద్దేశ్యమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. 9సంక్షేమ పథకాల్లో నియోజకవర్గ ప్రజలు రూ.3కోట్ల60లక్షల నిధులు లబ్ధిపొందారని తెలిపారు. గత ప్రభుత్వం అప్పులను కట్టుకుంటూ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం రేవంత్‌రెడ్డికే దక్కుతుందన్నారు. గతంలో మహిళలకు రూ.3కోట్ల11లక్షల రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీకి మహిళలంతా అండగా ఉండాలని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకుంటే మరింత అభివృద్ధితో పాటు సంక్షేమాభివృద్ధి పథకాలు అందుతాయన్నారు.

అధికార పార్టీకి అండగా ఉంటేనే పాలన సక్రమంగా జరుగుతుం దన్నారు. మహిళల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. ప్రభుత్వం ఇచ్చే అవకాశాలను మహిళలు వినియోగించుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో చేవెళ్ల ఆర్డీవో చంద్రకళ, ఎంపీడీవో హిమబింధు, తహసీల్దార్ కృష్ణయ్య, చేవెళ్ల, ముడిమ్యాల సోసైటి చైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, మాజీ జడ్పీటీసీలు మాలతీ కృష్ణారెడ్డి, కాలె శ్రీకాంత్, మున్సిపల్ అధ్యక్షులు బి.శ్రీనివాస్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, సర్దార్‌నగర్‌మార్కెట్ కమిటీ చైర్మెన్ సురేందర్‌రెడ్డి, వైస్ చైర్మెన్ చంద్రశేఖర్‌రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు, చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మెన్, వైస్ చైర్మెన్ గడ్డమీది పెంటయ్యగౌడ్, బ్యాగరి రాములు, మాజీ సర్పంచులు గోపాల్‌రెడ్డి, జహంగీర్, శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ రాంరెడ్డి, నాయకులు మాణిక్యం, రవీందర్, మహిళా సంఘాల అధ్యక్షులు, సంఘం సభ్యులు తదితరులు ఉన్నారు.

## స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు

### కలెక్టర్ ప్రతీక్ జైన్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 25):** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళల ఆర్థిక అభివృద్ధి సంక్షేమం కోసం స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు పంపిణీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. మంగళవారం జిల్లాలో 9,232 స్వయం సహాయక సంఘాల మహిళలకు 7.38 కోట్ల రూపాయలు జులై , 2025 వరకు వడ్డీ లేని రుణాలు ముఖ్య మంత్రి చేతుల మీదుగా విడుదల చేయగా రోజు స్వయం సహాయక సంఘాల మహిళల ఖాతాలలో జమ చేయడం జరిగిందన్నారు. పరిగి 2781 సంఘాలకు 2.23 ,కోడంగల్ 1,101 సంఘాలకు 0.84, తాండూర్ 2,113సంఘాలకు 1.77, వికారాబాద్ 2,664 సంఘాలకు 2.20 కోట్ల రూపాయలు , నియోజకవర్గాలలో స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలు జమ చేయడం జరిగిందన్నారు.

## మేడ్చల్ కేఎల్‌ఆర్ వెంచర్‌లో అక్రమ నిర్మాణాల జోరు..

- అనుమతులు జీ ప్లస్ టు.. నిర్మాణాలు మాత్రం నాలుగు అంతస్తులు
- అధికారుల చర్యలు శూన్యం



మేడ్చల్, మేజర్ న్యూస్ (నవంబర్, 25): మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని కేఎల్‌ఆర్ వెంచర్‌లో నిర్మాణ నిబంధనలను సూటిగా ఉల్లంఘిస్తూ ఇష్టానుసారంగా భవనాలు వెలుస్తున్నాయి. జీ ప్లస్ టు అనుమతులు మాత్రమే పొందినప్పటికీ నాలుగు అంతస్తుల భవనాలు నిర్మించడంపై అధికారులు స్పందించకపోవడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. ప్రాంతంలో పలువురు టౌన్ ప్లానింగ్ నిబంధనలను అతిక్రమించి అనుమతులు లేకుండా నిర్మాణాలు కొనసాగిస్తుండగా, వీటిపై చర్యలు తీసుకోవాల్సిన సంబంధిత విభాగం అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ అక్రమ నిర్మాణాలు భవిష్యత్తులో ప్రమాదాలకు దారితీయవచ్చని, ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందని వారు హెచ్చరిస్తున్నారు. ప్రతి అక్రమ భవనం వెనుక పలువురు పెద్దల అండదండలు ఉండడంతో అధికారులే వెనుకడుగు వేస్తున్నారని స్థానిక ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వెంటనే అధికారులు స్పందించి, అనుమతులు లేని భవనాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేశారు.

# మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలి

- అదనపు కలెక్టర్ శ్రీనివాసా రావు
- మహిళలకు వడ్డీలేని ఋణాల చెక్కులు అందజేత



**కందుకూరు,మేజర్‌న్యూస్( నవంబర్ 25):** మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా పయనించాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాసారావు అన్నారు. మహిళలకు ప్రభుత్వ చేయూతలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలో నవారు కిష్టమ్మ పంక్షన్ హాల్లో ఏపీఎం నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్, పీడీ శ్రీలత, ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ కృష్ణ నాయక్, వైస్ చైర్మన్ యాదయ్య, పాక్స్ చైర్మన్లు చంద్రశేఖర్, పాండు యాదవ్‌లు వడ్డీలేని ఋణాల కింద మహేశ్వరం నియోజకవర్గంలోని మహిళా సంఘాలకు 2.41 కోట్ల రూపాయల చెక్కును అందించారు.

కార్యక్రమంలో ఎంపీడీవో సరిత,డీపీఎం యాదయ్య, మహేశ్వరం, కందుకూరు, ఏపీఎంలు,మహిళా సమాఖ్య అధ్యక్షురాలు, సీసీలు, వివిధ గ్రామాల సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# నాసిరకమైన భోజనం పట్ల అసంతృప్తి...

### చాపలగూడెం పాఠశాలలో నీళ్ల చారుతో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం

**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (నవంబర్ 25):** కుల్కచర్ల మండల పరిధిలోని చాపలగూడెం పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం పట్ల మండల నాయకులు అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మెనూ చార్జీలను పెంచింది. కానీ గ్రామీణ ప్రాంతాలలో మాత్రం భోజనాన్ని పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. మండల పరిధిలోని చాపలగూడెంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముది రాజ్, పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసి విద్యార్థులకు నీళ్ల చారుతో వడ్డిస్తున్న భోజనం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాల ఉపాధ్యాయురాలుని ప్రశ్నించగా పొంతనలేని సమాధానం చెప్పడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు న్యాయమైన భోజనం అందించాలని మెనూ చార్జీలు పెంచినప్పటికీ నాసిరకమైన భోజనం అందించడం సమంజసం కాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువ నాయకుడు కుమ్మరి స్వామి, మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, కుల్కచర్ల మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య గౌడ్ తదితరులు ఉన్నారు.



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

# మహిళల ఆత్మగౌరవం పెంపే ప్రభుత్వ లక్ష్యం

● కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్


ఉడిమేశ్వరంలో మహిళలకు చీరలు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు



**కొడంగల్, మేజర్ న్యూస్ (నవంబరు 25):** మహిళల ఆత్మగౌరవం పెంపే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్ అన్నారు. మహిళల సంక్షేమం, ఆర్థికాభివృద్ధి, రక్షణకు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్నదే ప్రభుత్వ ధ్యేయం అన్నారు. మంగళవారం కొడంగల్ మండల పరిధిలోని ఉడిమేశ్వరం, హస్నాబాద్ తదితర గ్రామాల్లో ఇందిరా మహిళా శక్తి ఆధ్వర్యంలో మహిళలకు స్థానిక నాయకులతో కలిసి చీరలు పంపిణీ చేశారు. 18 ఏళ్లు నిండిన ప్రతీ మహిళకు ప్రభుత్వం ఇందిరమ్మ చీర పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. మహిళల సాధికారతకు పెద్ద పీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి మహిళలందరూ అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమేశ్, ఉడిమేశ్వరం, హస్నాబాద్ గ్రామాల కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు కుమ్మరి శ్రీనివాస్, టీ.భీములు, కే.శ్రీనివాస్, నరేందర్, సయ్యద్‌పాష, మాసప్ప, ఫీల్డ్ అసిస్టెంట్ జనార్ధన్, సాయిలు, మహేశ్, మహిళా సంఘం అధ్యక్షురాలు నర్సమ్మ, బుక్ కీపర్ సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

# దోమ మండలం బీసీ జేఏసీ అడక్ కమిటీ ఏర్పాటు



**దోమ, మేజర్ న్యూస్ (నవంబర్ 25)॰** దోమ తిరుమల తిరుపతి కళ్యాణ మండపంలో బీసీల సమావేశం ఏర్పాటు చేశారు. అట్టి సమావేశంలో బీసీ జేఏసీ చైర్మన్‌గా మేకల గోవర్ధన్ ముదిరాజ్, వైస్ చైర్మన్‌గా నరసింహ యాదవ్, జేఏసీ జనరల్ సెక్రెటరీగా రమేష్ గౌడ్,సెక్రెటరీ మహేష్ కుమార్, సలహాదారులుగా డాక్టర్ జగన్మోహన్, రామకృష్ణ ధనేశ్వర్,మాజీ సర్పంచ్ కేశవులుకొండాయిపల్లి, చందుమోత్కూర్, గోపాల్ మోత్కూర్ శాంతు కుమార్ ఖమ్మం నాచారం,శ్రీశైలం బోయినిఖమ్మం నాచారం, బోయిని లక్ష్మయ్య దోమ,బంగ్లా యాదయ్య దోమ, బోయిని గోవర్ధన్ (మైలారం) జంగయ్య (బుద్లాపూర్...) ప్రచార కార్యదర్శి జోగు వెంకటయ్య మల్లేపల్లిగా నియమితం అయ్యారు. ఈ సందర్భంగా జేఏసీ కాంసెన్సీ కన్వీనర్ సదానందం కో కన్వీనర్ ఆనంద్ గౌడ్ అడ్వకేట్ అదే విధంగా వీరంపల్లి సత్తయ్య పెద్దలు రామస్వామి, బిచ్చన్న రామ రెడ్డి పల్లి యాదయ్య బండ వెరికచెర్ల శ్రీశైలం బహుజన దళితుల ఉద్యమకారుడు పోరాటాల రామన్న మాట్లాడుతూ ప్రస్తుత హడక్ కమిటి మాత్రమే తర్వాత పూర్తి సాధనకు కొత్తగా నియమితులైన సభ్యులకు గ్రామస్థాయిలో కమిటీలు ఏర్పాటు చేయవలసిందిగా బీసీ హక్కుల సాధన కోసం కృషి చేశారు.

# ఎన్యూమరేటర్లకు శిక్షణ తరగతులు



**దోమ,మేజర్ న్యూస్ (నవంబర్ 25)॰** మండల గణాంకాల అధికారి మురళి. దోమ మండల స్థాయి సమన్వయ సంఘం పరిధిలోఎన్యూమరేటర్లకు మంగళవారం నాడు మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా మండలం ఘనంక అధికారి మురళి మాట్లాడుతూ కేంద్ర జల వనరుల శాఖ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ప్రతి ఐదేళ్లకొకసారి చిన్న తరహా నీటి వనరుల గణన 2 వేల హెక్టార్ల లోపు ఆయకట్టు గల వనరుల గణన చేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న 7 చిన్న తరహా సాగునీటి నీటి వనరుల గణన ఎలాంటి పేపర్ ఉపయోగించకుండా స్మార్ట్ ఫోన్‌లోని యాప్ ద్వారా పూర్తిగా డిజిటల్ పద్ధతిన నిర్వహించడం జరుగుతుందన్నారు. డేటా ఎంట్రీ, స్క్రూటినీ తదితర పనులు నిర్వహించాల్సి ఉంటుందని తహసిల్దార్ ఆఫీస్ లో పనిచేస్తున్న జిపిఓలు, డిఆర్‌డిఓలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు ఎన్యూమరేటర్లుగా తీసుకొని గణనా పూర్తి చేయాల్సి ఉంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ గోవిందమ్మ, ఎంపీడీవోగ్యామా, మండల వ్యవసాయ అధికారి ప్రభాకర్ రావు, ఎంపిఓ రాజేష్, పంచాయతీ కార్యదర్శులు,ఫీల్డ్ అసిస్టెంట్లు, ఏఈఓలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అవకాశాలను అందిపుచ్చుకొని ముందుకు సాగాలి

● మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి



**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (నవంబర్ 25) :** మహిళలు అందిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని ప్రతి రంగంలో రాణించాలని మాజీ మంత్రి, మేడ్చల్ నియోజకవర్గం ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి పోచారంకు చెందిన 18వ వార్డు మాజీ కౌన్సిలర్ బద్దం మమత జగన్‌మోహన్‌రెడ్డి రచించిన నేటి స్త్రీ పుస్తకాన్ని మంగళవారం బోయినపల్లి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మల్లారెడ్డి, ఆయన సతీమణి కల్పనల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి మహిళల సామాజిక, కుటుంబ పరిస్థితులను ప్రతిబింబించేలా పుస్తకం రచించిన మమతను అభినందించారు. మహిళలు కుటుంబ బాధ్యతలతో పాటు రాజకీయ, సామాజిక రంగాల్లోనూ రాణిస్తున్న నేపథ్యంలో ఈ పుస్తకం యువతికి మార్గదర్శకంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. మహిళల ప్రగతికి అనుగుణంగా మారుతున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఎదుగుదలకు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బద్దం జగన్ మోహన్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, హరి మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కీసరగుట్ట హుండీ ఆదాయం

## రూ..1,26,93,713/-



**కీసర,మేజర్ న్యూస్,(నవంబర్ 25):** కార్తీకమాసం కీసరగుట్ట శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి ఆలయ హుండీ ఆదాయం మంగళవారం లెక్కించారు. ఆలయ మహామండపంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా సహాయ కమీషనర్ ఎ.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన హుండీ ఆదాయం 1,26,93,713/-గా వచ్చింది. కాగా కార్తిక మాసం (30) రోజుల ఆదాయము వివరములు...

**పూజ టికెట్స్ ఆదాయం: రూ .21,90,050.00**

**శ్రీ స్వామి వారి ప్రసాదముల ఆదాయము: రూ. 33,76,580.00**

**ఇతర ఆదాయము:రూ 2. 40,77,065.00**

**హుండీ ఆదాయము: రూ. 30,50,018.00**

**మొత్తము ఆదాయము: రూ. 1,26,93,713.00**

కార్యక్రమంలో కీసరగుట్ట దేవస్థానం చైర్మన్ టి.నారాయణ శర్మ, కార్యనిర్వహణాధికారి కే.సుధాకర్ రెడ్డి, ధర్మ కర్తల మండలి సభ్యులు కే. కృష్ణ రెడ్డి, పి.రాజు, రెడ్డి బోయిన ప్రవీణ్ కుమార్, మొరుగు ముత్యాలు, డి.ప్రసాద్, సామల అమరేందర్, రాపోలు శంకరయ్య, జూపల్లి సాయిలు, పి.ప్రభాకర్ గౌడ్, బి. సురేష్ యాదవ్, ప్రధాన అర్చకులు బలరాం శర్మ మరియు సిబ్బంది పాల్గొన్నారు. హుండీ లెక్కింపు కార్యక్రమంలో, నృసింహ సేవ సమితి, మల్లికార్జున సేవ సమితి వారు పాల్గొన్నారు.

# సొంత గూటికి చేరిన తుమ్మటి క్రిష్ణ యాదవ్

మహేశ్వరం,మేజర్‌న్యూస్(నవంబరు 25): తుమ్మలూర్ గ్రామానికి చెందిన తుమ్మటి క్రిష్ణ యాదవ్ మంగళవారం బీజేపీ కార్యాలయంలె మహే శ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ ,రంగారెడ్డి స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ అందెల శ్రీరాములు యాదవ్ సమక్షంలో బీజేపీ పార్టీలో చేరారు. క్రిష్ణను సాదరంగా ఆహ్వానించి శాలువ కప్పి పార్టీలోకి అహ్వానించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మద్ది రాంరెడ్డి,నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# అయ్యప్పనామస్మరణతో మారుమ్రోగిన కొల్కులపల్లి

- బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు, అయ్యప్ప మాలధారణ గురుస్వామి కాసుల వెంకటేష్ ఆధ్వర్యంలో కొల్కులపల్లిలో వైభవంగా అయ్యప్ప మహాపడిపూజ
- పడిపూజకు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన ఏఎంసి మాజీ చైర్మన్, మాజీ సర్పంచ్, బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు, వివిధ గ్రామాల నాయకులు, భక్తులు







మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 25): మాడ్గుల మండలం కొల్కులపల్లి రామలింగేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మితమవుతున్న అయ్యప్పదేవాలయం ఎదుట అయ్యప్పమాలధారణ గురుస్వామి, భారతీయ జనతాపార్టీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు, బాలాజీ ఎలక్ట్రికల్స్, క్రేన్ సర్వీసెస్ అధినేత కాసుల వెంకటేష్ ఆధ్వర్యంలో సోమవారం అయ్యప్ప మహాపడిపూజ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. బందకవి రమణ మంత్రోచ్ఛరణల మధ్య నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి, కొల్కులపల్లి మాజీ సర్పంచ్ భట్టు అనురాధకిషన్‌రెడ్డి, బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహ్మారెడ్డి, వందేమాతరం ఫౌండేషన్ అధ్యక్షులు భట్టు నర్సిరెడ్డి, వివిధ గ్రామాల నాయకులు, అయ్యప్ప, శివమాల, హనుమాన్ మాలధారణ భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా భక్తుల అయ్యప్పనామస్మరణతో కొల్కులపల్లి మారుమ్రోగింది. ఈ కార్యక్రమంలో కొల్కులపల్లితో పాటు మండలంలోని వివిధ గ్రామాల భక్తులు, నాయకులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి బిఆర్ఎస్ గ్రామాధ్యక్షులు, నాయకుల ఆర్థిక సహాయం



మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 25): మాడ్గుల మండలం సుద్ధపల్లి గ్రామానికి చెందిన చందు అనారోగ్యంతో బాదపడుతూ హైద్రాబాద్ నీమ్స్ ఆసుపత్రిలో చికిత్స అనంతరం ఇటీవలే మృతిచెందాడు. ఈమేరకు మంగళవారం సుద్ధపల్లి బిఆర్ఎస్ గ్రామాధ్యక్షులు కొప్పుల శివకుమార్‌గౌడ్ స్థానికులతో కలిసి మృతుడి కుటుంబీకులకు పరామర్శించి తక్షణ సహాయంగా 3వేల రూపాయల ఆర్థిక అందజేశారు. అదేవిధంగా చందు మృతి విషయాన్ని ఆర్కపల్లి సింగిల్‌విండో డైరెక్టర్ కల్లు రాజవర్ధన్‌రెడ్డి ద్వారా తెలుసుకున్న మిషన్‌భగీరథ మాజీ వైస్ చైర్మన్, తలకొండపల్లి మాజీ జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ మృతుడి కుటుంబీకులకు 3వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని సమకూర్చినట్లు శివకుమార్‌గౌడ్ తెలిపారు. అదేవిధంగా సుద్ధపల్లికి చెందిన కొప్పుల శ్రీరాములుగౌడ్ 2వేల రూపాయలు, మాజీ ఎంపిటిసి గ్యార వెంకటయ్య 2వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయగా సుద్ధపల్లి గ్రామపంచాయతి మాజీ కోఆప్షన్ సభ్యులు తేరటిపల్లి గురునాథం 25 కిలోల బియ్యం బస్తాను మృతుడి కుటుంబీకులకు అందజేసినట్లు బిఆర్ఎస్ గ్రామకమిటి అధ్యక్షులు కొప్పుల శివకుమార్‌గౌడ్ వివరించారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి రామస్వామి, బిఆర్ఎస్ గ్రామకమిటి ఉపాధ్యక్షుడు పందుల శ్రీకాంత్ గౌడ్, గ్రామస్థులు, నాయకులు తోట శ్రీనివాస్, శ్రీను, వినోద్‌కుమార్, జి. అంజి, ఏర్పుల రాజ్‌కుమార్, పందుల అబ్బయ్య, పార్షపాక పరమేశ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# నీటి సమస్య పరిష్కారం



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 25)ఃచేవెళ్ల మండలం తంగడపల్లి గ్రామంలోని 3వ వార్డులో నీటి సమస్య ఎక్కువగా ఉండడంతో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండుయాదవ్ స్వంత నిధులతో బోరు మోటరు వేయించి నీటి సమస్యను పరిష్కరించారు. గ్రామంలో నీటి సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. గ్రామాభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానన్నారు.

## రౌండ్ టేబుల్ సమావేశం విజయవంతం చేయాలి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 25)ః తెలంగాణ ఉద్యమ కారుల కు ఇచ్చిన హామీలను అమలు చేయా లని డిమాండ్ చేస్తూ ఈనెల 27న నిర్వహిం చతలపెట్టిన రౌండ్ టేబుల్ సమా వేశంను విజయంతం చేయాలని ఉద్యమకారుల ఫోరం చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం ఇంచార్జ్ యాలాల మహేశ్వర్‌రెడ్డి కోరారు. హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్ మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం 5గంటల వరకు సమా వేశం ఉంటుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 2సంవత్సరాలు కావొస్తున్న ఉద్యమకారులకు ఇచ్చిన హామీలపై స్పష్టత లేదన్నారు. గత ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# పల్లెల్లో స్థానిక సందడి

**బలబలాలను లెక్కలేసుకొని పోటీకి సిద్ధమవుతున్నఆశావాహులు**

మహేశ్వరం,మేజర్‌న్యూస్(నవంబరు 25): మహేశ్వరం మండలం లో పల్లెల్లో స్థానిక సందడి నెలకొంది. రిజర్వేషన్లపై ఉత్కంఠ బలమైన అభ్యర్థులను బరిలో దింపేందుకు పార్టీల వ్యూహాలు స్థానిక సంస్థల ఎన్నికల సందడి మొదలైంది. పోటీలో ఉండేలా ఆశావాహులు సన్నద్ధమవుతున్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల కసరత్తులో భాగంగా వార్డులు, పంచాయతీల వారీగా ఓటరు జాబితా ఇప్పటికే విడుదల కావడంతో ఒక్కసారిగా పల్లెల్లో ఎన్నికల వాతావరణం వేడెక్కింది. ఓటరు జాబితా పట్టుకుని ఆశావాహ నేతలు సామాజికవర్గాల వారీగా లెక్కలు వేసుకుంటున్నారు. అనుగుణంగా ఆయా పంచాయతీలు, వార్డులనుంచి అభ్యర్థులను బరిలో దింపేందుకు ప్రధానరాజకీయ పార్టీలు కసరత్తు చేస్తున్నాయి. అదే విధంగా సమర్ధవంతంగా నిర్వహించేందుకు అధికారయంత్రాంగం సైతం సిద్ధ మవుతున్నట్లు అధికారులు తెలుపుతున్నారు. దీంతో పంచాయతీ రిజర్వేషన్లు ఎలా ఉండబోతున్నాయి అన్నదానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది

★ప్రజల్లోకి ఆశావాహులు: త్వరలో గ్రామపంచాయతీ ఎన్నికలు జరిగే అవకాశం ఉండడంతో సర్పంచ్ పోటీ చేయాలనుకునే ఆశావాహులు ప్రజల మద్దతు కూడగట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇందుకోసం ఆశావహులు ప్రజల్లోనే ఉంటూ గ్రామాల్లో చిన్నాచితక శుభ, అశుభ కార్యక్రమాలకు హాజరవుతూ ప్రజల దృష్టిని ఆకర్షించే ప్రయత్నాలు మొదలు పెట్టారు. తాము పోటీల్లో ఉంటామనే సంకేతాలు ఇస్తున్నారు. కొన్నిచోట్ల ప్రజల్లో పేరున్న తాజా మాజీలు మళ్లీ ప్రజల మధ్యే ఉంటుండగా మరికొన్ని చోట్ల అధికారపార్టీకి చెందిన నాయకులు ప్రభుత్వం తమదేని తాము ఉంటేనే పనులు అవుతాయని ప్రజలకు దగ్గరయ్యే ప్రయత్నాలు చేస్తున్నారు.. ఒక్కోగ్రామంలో నలుగురైదుగురు ప్రయత్నాలు చేస్తున్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రెండు పర్యాయాలు జరిగిన ఎన్నికల్లో అదే పార్టీకి చెందిన సర్పంచ్ లే అధిక శాతం నెగ్గారు. ప్రస్తుతం కాంగ్రెస్పార్టీ అధికారంలో ఉండడంతో ఈ సారి తమను ఆదరిస్తారని కాంగ్రెస్ శ్రేణులు ప్రజలకు దగ్గరయ్యే ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నాయి. 30 గ్రామ పంచాయితిలో దాదారు త్రిముఖ పోటీ ఉంటుందని ప్రజలు అనుకుంటున్నారు.ఓటర్లును ఇప్పటికే ప్రసన్న చేసుకుంటున్నారు.

## జీహెచ్ ఎంసీలో మున్సిపాలిటీల విలీనానికి బీజేపీ వ్యతిరేఖం

**- జీహెచ్ ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి**

హయత్ నగర్, మేజర్ న్యూస్ః 27 మున్సిపాలిటీలను జీహెచ్ఎంసీ లో కలపడాన్ని బీజేపీ వ్యతిరేకిస్తుందని జీహెచ్ ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మన్సూరాబాద్ కొర్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి అన్నారు. మంగళవారం జరిగిన జీహెచ్ ఎంసీ కార్పొరేటర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వందేమాతరం గీతం ఆలపించిన సమయంలో కొందరు మజ్లిస్ కార్పొరేటర్లు కొందరు కూర్చొని ఉండడం దౌర్భాగ్యమని, వందేమాతర గీతాన్ని రెస్పెక్ట్ చేయని సభ్యులను పదేళ్లపాటు పోటీ చేయకుండా నిషేధించాలన్నారు.

## మహిళల మనసు చూరగొన్న ఇందిరా మహిళాశక్తి చీరలు

★అందుగులలో ఇందిరామహిళాశక్తి చీరలు పంపిణీ చేసిన మాజీ సర్పంచ్, కాంగ్రెస్ నాయకులు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 25): ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం ఇందిరామహిళాశక్తి పథకం ద్వారా సరఫరా చేస్తున్న చీరలు మహిళల మనసు చురగొంటున్నట్లు మాడ్గుల మండలం అందుగుల మాజీ సర్పంచ్ అందుగుల జయలక్ష్మిరాజు తెలిపారు. గతంలో పంపిణీ చేసిన చీరలకు, ప్రస్తుతం పంపిణీ చేసిన చీరలకు చాల వ్యత్యాసం ఉన్నట్లు, ఇందిరా మహిళాశక్తి పథకం చీరలు నాణ్యతగా, ఆకర్షణీయంగా వున్నందున మహిళలు ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మాజీ సర్పంచ్ వివరించారు. ఈమేరకు మంగళవారం అందుగుల గ్రామంలో ప్రభుత్వం ద్వారా సరఫరా చేయబడ్డ ఇందిరామహిళాశక్తి చీరలను మహిళా సంఘం అధ్యక్షురాలు కొప్పుల శ్రీలత, కొప్పుల వెంకటమ్మ మహిళా సంఘం సభ్యులు, నాయకులతో కలిసి మాజీ సర్పంచ్ జయలక్ష్మిరాజు 100మంది మహిళలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విఓఏ బండపల్లి శిరీష, గ్రామస్థులు, నాయకులు రుద్రాక్షల రవి, దశరథం, గోపాల్ , మహిళా సంఘాల సభ్యురాండ్లు, మహిళలు పాల్గొన్నారు.

# కుక్కల బెడద నివారణకు చర్యలు

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 25)ఃచేవెళ మున్సిపాలిటీ పరిధిలో వీధి కుక్కల బెడద తీవ్రంగా ఉందని ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను పురపాలక సంఘం ద్వారా తగు చర్యలు తీసుకోనున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఎస్.వెంకటేశం తెలిపారు. పురపాలక సంఘం పరిధిలో వీధి కుక్కల బెడద తగ్గించేందుకు వీధి కుక్కలను పట్టుకుని ఎ.బి.సి సెంటర్‌కు తరలించి అవసరమైన శాస్త్రచికిత్స చేయిస్తామని, 5రోజులు వాటిని సంరక్షించి పట్టుకున్న ప్రాంతాల్లోనే విడిచిపెట్టడం జరుగుతుందన్నారు. వీధికుక్కల సంరక్షణ, ఆహార ఏర్పాట్ల కోసం యానిమల్ వెల్ఫర్ సోసైటితో చేవెళ్ల మున్సిపాలిటీ అగ్రిమెంట్ చేసుకోవడం జరిగిందన్నారు. వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉంటే 9701497178ను సంప్రదిస్తే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

సూర్య
www.suryaa.com



## పంట రుణమాఫీ-సన్న వడ్ల బోనస్ విడుదల చేయాలని

# సీఎం రేవంత్ రెడ్డికి రైతు నేతల వినతి

**మేడ్చల్ జిల్లా రైతు సమాఖ్య ప్రతినిధుల వినతిపత్రం సమర్పణ**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్, 25):
పంట రుణమాఫీ మరియు సన్న వడ్ల బోనస్ విషయంలో అన్యాయం జరుగుతోందని ఆరోపిస్తూ, అర్హులైన రైతులకు తక్షణ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డికి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రైతు సమాఖ్య ప్రతినిధులు జిల్లా అధ్యక్షుడు ముద్దం సంజీవ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్‌లోని జ్యోతిరావు పూలే ప్రజా భవన్‌లో వినతిపత్రాన్ని సమర్పించారు.

పంట రుణమాఫీ ప్రక్రియలో అనేక మంది రైతులు అర్హులైనా, కొన్ని సాంకేతిక లోపాలు మరియు బ్యాంకుల నిర్లక్ష్యం కారణంగా ఇప్పటికీ రుణమాఫీ పొందలేకపోయారని నేతలు వినతి పత్రంలో వివరించారు. ప్రభుత్వం ఆదేశించిన ప్రకారం అప్పు తీసుకున్న రైతుల జాబితాలను కొన్ని బ్యాంకులు సకాలంలో పంపకపోవడం, 12.12.2018 నుండి 09.12.2023 మధ్య తీసుకున్న రూ.2 లక్షలలోపు పంట రుణాలపై అసలు%-%వడ్డీ కలిపి రెండు లక్షలకు మించి చూపించడం వల్ల అనేక మంది రైతులు అర్హత కోల్పోయినట్లు పేర్కొన్నారు. ఆధార్ కార్డుల్లో పేర్లలో పొరపాట్లు, ఒకే కుటుంబంలో రెండువారి పేర్లపై పంట రుణాలు ఉండటం రుణమాఫీ నిష్పక్షపాతంగా అమలు కాకపోవడానికి ప్రధాన కారణాలని తెలిపారు.

ఈ అంశాలపై వ్యవసాయ శాఖ అధికారులు, బ్యాంకు మేనేజర్లు మరియు జిల్లా కలెక్టర్‌లను పలుమార్లు సంప్రదించినప్పటికీ స్పందన లభించకపోవడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిపారు. రైతుల పక్షాన ప్రభుత్వం నిలబడి రూ.2 లక్షలలోపు అసలు (మిత్తి కలుపకుండా) ఉన్న పంట రుణాలను వెంటనే రుణమాఫీ చేయాలని, పెండింగ్‌లో ఉన్న అంశాలను పునఃపరిశీలించాలని ప్రతినిధులు కోరారు.

ఇక, సివిల్ సప్లై శాఖ విడుదల చేయాల్సిన రూ.1,62,00,000/- విలువైన సన్న వడ్ల బోనస్ ఇప్పటివరకు 866 మంది రైతుల ఖాతాల్లో జమ కాలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై 30.06.2025, 18.08.2025 మరియు 17.11.2025 తేదీల్లో ప్రజావాణి ద్వారా జిల్లా కలెక్టర్‌కు వినతులు సమర్పించినప్పటికీ ఇప్పటి వరకు స్పందన రాలేదని వివరించారు.

**రైతు నేతల ఆవేదన:**

ఈ సందర్భంగా జిల్లా రైతు సమాఖ్య అధ్యక్షుడు ముద్దం సంజీవ రెడ్డి మాట్లాడుతూ,..
"రైతు చెమట చుక్కకు విలువ రావాలి. ప్రభుత్వం ప్రకటించిన పంట రుణమాఫీ హక్కు ం దానం కాదు. సన్న వడ్ల బోనస్ విడుదలలో నెలల తరబడి ఆలస్యం రైతులను అప్పుల బారిన పడేసింది. అర్హులైన ప్రతీ రైతుకు ప్రభుత్వం తక్షణమే న్యాయం చేయాలి" అని కోరారు.

**వ్యవసాయ మంత్రికి వినతిపత్రం సమర్పణ:**

అదే క్రమంలో బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కార్యాలయంలో కూడా వినతిపత్రాన్ని రైతు ప్రతినిధులు సమర్పించారు. రైతుల సమస్యలను మంత్రి వర్యులకు వివరించి తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

**వినతిపత్రం అందజేసిన నాయకులు**

కొమ్మిడి మహిపాల్ రెడ్డి, ఉద్దమర్రి ఆంజనేయులు, బండి జగన్నాథం, సింగం సత్యనారాయణ, కేతావత్ సుధాకర్ నాయక్, ఎర్ర సత్యనారాయణ, కంఠం జగన్ మోహన్ రెడ్డి, ఎడ్ల సుధాకర్, సింగం ఆంజనేయులు, ఎలిమినేటి శ్రీనివాస్ రెడ్డి, శివకుమార్, కొత్తకాపు జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మా మాటే శాసనం!




**● ఒంటెద్దు పోకడతో చైర్మన్ వ్యవహారం - ఆలయ పవిత్రతకు భంగం**

**● కీసర గుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో ఉద్రిక్తత**

**● కీసరగుట్ట ఆలయంలో జరుగుతున్న అక్రమాలపై ట్రస్ట్ బోర్డ్ సభ్యుల ప్రెస్ మీట్**

కీసర.మేజర్ న్యూస్,(నవంబర్ 25):
కీసర గుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న అక్రమాలు, అవినీతిపై రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు. దేవస్థానం చైర్మన్ తటాకం నారాయణ శర్మ అవమానకర వ్యాఖ్యలతో ఆలయ పవిత్రతకు భంగం కల్గిందని ట్రస్ట్ బోర్డ్ సభ్యులు మీడియా ప్రకటనలో తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కార్తీకమాసం ముగింపు సందర్భంగా మంగళవారం నిర్వహించిన హుండీ లెక్కింపులో పాల్గొన్న సమయంలో చైర్మన్ నారాయణ శర్మ "గుడి మాది%ొ% ట్రస్ట్ బోర్డ్ సభ్యులు అసలు మీరెవ్వరు? ఇవ్వాళ ఉంటరు రేపు పోతరు%ొ% మా మాటే శాసనం ఇక్కడ మాదే చెల్లుతుంది" అంటూ అవమానకరంగా ప్రవర్తించాడని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై నిరసనగా 16 మంది సభ్యుల్లో 10 మంది హుండీ లెక్కింపును బహిష్కరించి బయటకు వెళ్లిపోయినట్లు వారు తెలిపారు.

**సభ్యులు తమ మీడియా ప్రకటనలో పేర్కొన్న ఆరోపణలు:**

-వేలాది మంది భక్తులను దొడ్డి దారిన అభిషేకాలు- దర్శనాలు చేయించడం.
-డొనేషన్ పేరుతో నగదు సేకరించి ఆలయ ఆదాయానికి గండికొట్టడం.
-దీపారాధన అమ్మే వారితో లోపాయికారి ఒప్పందాలు చేసుకొని భక్తులను మోసం చేయడం.
-ఈవోను బెదిరించి నిర్ణయాలు బలవంతంగా అమలు చేయించడం.
-విఐపీ పేరుతో అనుచిత అభిషేకాలు, సన్మానాలు చేయించి సాధారణ భక్తులను అవమానించడం.
-డోనర్ల విరాళాలను అక్రమ మార్గంలో వెనక్కి మళ్లించడం.
-పౌండర్ ట్రస్టీ పేరుతో ప్రతిరోజు చైర్మన్ కుటుంబ సభ్యులు గంటల తరబడి ఉచిత అభిషేకాలు చేసుకోవడం వల్ల భక్తులకు ఇబ్బంది కలగడం.
-భక్తులు విశ్వాసంతో సమర్పించే విరాళాలు అక్రమ వినియోగానికి గురికావడం వంటివాటిని తాము తీవ్రంగా ఖండనీయమని పేర్కొంటూ, ఆలయంలో జరుగుతున్న అక్రమాలకు అడ్డుకట్ట వేయడానికి ఎండోమెంట్స్ ఉన్నతాధికారులు వెంటనే జోక్యం చేసుకుని రేగులర్ పర్యవేక్షణ కోసం ప్రత్యేక అధికారిణిని నియమించాలని సభ్యులు డిమాండ్ చేశారు.

**మీడియా ప్రకటనలో ...**

కౌకుట్ల కృష్ణా రెడ్డి, రెడ్డబోయిన ప్రవీణ్, పోచబోయిన రాజు, మొరుగు ముత్యాలు, దుందిగళ్ల దుర్గాప్రసాద్ గౌడ్, సామల అమరేందర్, రాపోల్ల శంకరయ్య, జూపల్లి సాయిలు, పాముకుంట్ల ప్రభాకర్ గౌడ్, భోనగిరి సురేష్ యాదవ్, తదితరులు పేర్కొన్నారు.



## 61 సం"పైబడిన వీఆర్ఏల

# వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలి

**● జీవో 81,85 ప్రకారం మిగిలిపోయిన 9797 కీ ఉద్యోగాలు వెంటనే ఇవ్వాలి ● కొడంగల్ కడ ఆఫీస్ ముట్టడి**



యాలాల మేజర్ న్యూస్ :(నవంబర్ 26)వీఆర్ఎల జీవో 81,85 ప్రకారం 61 ఏళ్లు పూర్తయిన వీఆర్ఎల వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని వీఆర్ఎలు కొడంగల్ కాడా కార్యాలయం ముట్టడి వినతి పత్రం అందజేశారు. యాలాల వీఆర్ఎల సంఘం అధ్యక్షులు కోట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని వీడలంటూ వీఆర్ఎలు 80 రోజుల పాటు పోరాటం చేయగా ప్రభుత్వం చర్చలు జరిపి వారసులకు ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. వీఆర్ఏ వారసులకు ఉద్యోగలు ఇవ్వకుండా ప్రస్తుత ప్రభుత్వం కాలయాపన చేస్తున్నదని మండిపడ్డారు.




## ఫిట్ ఇండియా ఉద్యమంలో భాగంగా

# శ్రీ చైతన్య పాఠశాలలో కంటి వైద్య శిబిరం

**● విద్యార్థుల్లో ఆరోగ్య అవగాహనకు శ్రీ చైతన్య స్కూల్ ప్రత్యేక కార్యక్రమం**



**మేడ్చల్, మేజర్ న్యూస్ (నవంబర్, 25):**
మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ చైతన్య పాఠశాల, మేడ్చల్‌లో స్మార్ట్ లివింగ్ కార్యక్రమం భాగంగా కంటి వైద్య శిబిరం సోమవారం నిర్వహించారు. విద్యార్థుల్లో ఆరోగ్యవంతమైన అలవాట్లను పెంపొందించేందుకు శ్రీ చైతన్య స్కూల్ చేపట్టిన ఈ వినూత్న కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

ఫిట్ ఇండియా మూమెంట్‌ను పురస్కరించుకుని విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి ఉదయం ర్యాలీ నిర్వహించి ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమాదేవి మాట్లాడుతూ,.. విద్యార్థులు ఆరోగ్యవంతమైన అలవాట్లను అలవర్చుకోవడం ద్వారా శారీరక, మానసిక దృఢత్వం పెరుగుతుందని, చురుకైన జీవనశైలి అభివృద్ధి చెందుతుందని తెలిపారు.

కార్యక్రమంలో భాగంగా మధ్యాహ్నం నిపుణులైన కంటి వైద్యుల బృందం విద్యార్థులందరికీ కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన సూచనలు, సలహాలు అందించారు.

# ఇందిర మహిళ శక్తి చీరలు పంపిణీ

మహేశ్వరం,మేజర్‌న్యూస్(నవంబరు25): మహేశ్వరం మండలంలోని సుభాన్‌పూర్ గ్రామంలో మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు కెఎల్‌ఆర్ ఆదేశానుసారం డ్వాక్రా మహి ళాలకు ఇందిరమ్మ మహిళ శక్తి పథకం ద్వారా చీరలను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల బిసి సెల్ అధ్యక్షుడు కుమార్ యాదవ్ , కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు హనుమంత్‌రెడ్డి,సీనియర్ నాయకులు మండల మాజీ రైతు బంధు అధ్యక్షుడు పరిగి రాఘవేందర్‌రెడ్డి ,యూత్ అధ్యక్షుడు ఎండీ రా మాజీ ఎంపీటీసీ రంజిత్ కుమార్, శ్రీను బిక్షపతి మహిళాలు పాల్గొన్నారు.



# మురుగునీటి శుద్ధితో చెరువులు సురక్షితం

▸▸ జల్ పల్లి పెద్ద చెరువు మురుగునీటి శుద్ధి కేంద్రానికి శ్రీకారం ▸▸ 46 కోట్ల సామర్థ్యం గల ఎస్టిపి కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి





జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్ 25):ఎస్టిపి కేంద్రాల ఏర్పాటుతో చెరువులో కలిసిన మురుగు శుద్ధి అయ్యి, చెరువు నీరు సురక్షితంగా ఉంటాయని మాజీ మంత్రి, ఎమ్మెల్యే పి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు.మహేశ్వరం నియోజకవర్గ పరిధి జల్ పల్లి పెద్ద చెరువు మురుగు నీటి శుద్ధి కొరకు 46 కోట్లతో 23ఎంఎల్ డి సామర్థ్యం గల ఎస్టిపి కేంద్రాన్ని మంగళవారం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, వాటర్ వర్క్స్ అధికారులు, స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. మూసి ప్రక్షాళన చేయాలంటే మూసీలో ఉన్న మురుగు నీటిని శుద్ధి చేసే ఎస్టిపి కేంద్రాలను ఏర్పాటు చేయాలనే ఆలోచనతో గతంలో కేసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 3వేల కోట్లతో మూసి చుట్టూ 31ఎస్టీపీ కేంద్రాలను కట్టడం జరిగిందన్నారు. అందులో భాగంగానే ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం మిగిలిన ఎస్టిపి కేంద్రాల పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. చెరువు నీటి శుద్ధి కరణ కొరకు రంగారెడ్డి జిల్లాకు మొత్తం 29 ఎస్టిపి కేంద్రాలు మంజూరు కాగా, అందులో భాగంగా మహేశ్వరం నియోజకవర్గానికి 151 కోట్ల నిధులతో నాలుగు ఎస్టీపి కేంద్రాలను ప్రభుత్వం ఆమోదించిందని తెలిపారు. ఇప్పటికే తుక్కుగూడలో 26 కోట్లతో చెరువు నీటి శుద్ధికర కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని అన్నారు.ఎస్టిపి కేంద్రాలు ఏర్పాటు చేయడంతో చెరువులో పేరుకుపోయిన చెత్త, మురుగు శుద్ధి అయ్యి, నీటిని మళ్లీ చెరువులోకి పంపించి, చెరువు నీరు సురక్షితంగా మార్చడం జరుగుతుందన్నారు. అలాగే చెరువులో పెరుగుతున్న చేపలు కూడా ఆరోగ్యంగా ఉంటాయన్నారు. జల్ పల్లిలో కంపెనీలు, కాలనీలు, విల్లాలు ఏర్పడడంతో ఆ మురుగునీరు అంత చెరువులో కలుస్తుందని, చెరువు నీరు సురక్షితంగా ఉండాలంటే ఎస్టిపి శుద్ధి కేంద్రాలు ఎంతో అవసరం అన్నారు. అలాగే హైదరాబాద్ నుండి రింగ్ రోడ్డు వరకు జనాభా పెరుగుతూ అనేక కాలనీలు ఏర్పడ్డాయని, దీంతో మురుగు నీరు చెరువులో కలుస్తున్న సందర్భంలో చెరువులు మురికి కూపంగా మారకుండా ఉండేందుకు ఎస్టిపి నీటి శుద్ధి కేంద్రాలు దోహద పడతాయన్నారు. మెట్రో వాటర్ వర్క్స్ అధికారులు ఎంతో శ్రమించి గత సంవత్సరం నుండి రెవెన్యూ అధికారులతో కలిసి భూములను సేకరించడంలో శ్రమించిన మెట్రో వాటర్ వర్క్స్ అధికారులందరినీ అభినందిస్తూ, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎండబ్ల్యూ ఎస్ అధికారులు, జల్ పల్లి మున్సిపాలిటీ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్ హామేద్,యంజాల జనార్ధన్, మాజీ కౌన్సిలర్ పల్లపు శంకర్, జల్ పల్లి బిఆర్ఎస్ మైనారిటీ అధ్యక్షులు షేక్ అఫ్జల్, యూత్ వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ యంజాల అర్జున్, సయ్యద్ బదర్, మేరాజ్ ఖాన్, బర్కత్ అలీ, సలీం, అజీమ్, హుస్సేన్, ఫైసల్, మారుతి, సయ్యద్ పటేల్, నాగభూషణం, బాస శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల అందజేత





మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 25): మాడ్గుల మండలం నల్లజెర్వు గ్రామానికి చెందిన ఇద్దరు బాధిత కుటుంబీకులకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం మంజూరుచేసిన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను కాంగ్రెస్ సీనియర్ నాయకులు రెడ్డిరెడ్డి వెంకట్‌రెడ్డి, వడ్డేపల్లి నవీన్‌గౌడ్‌లు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన కెంచ జంగమ్మకు 23వేల రూపాయలు, వడ్డేపల్లి ఇందుకు 21వేల రూపాయల వైద్య ఖర్చులను ప్రభుత్వం మంజూరుచేయగా అట్టి సిఎంఆర్ఎఫ్ చెక్కులను స్థానికులతో కలిసి వెంకట్‌రెడ్డి, నవీన్‌గౌడ్‌లు బాధిత కుటుంబీకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, నాయకులు కట్ట శేఖర్, కట్ట మైసయ్య, వెంకటయ్య, నీల కృష్ణయ్య, కట్ట జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలి

**బీజేపీ రాష్ట్ర నాయకులు గోగిరెడ్డి లచ్చిరెడ్డి**



మంచాల, మేజర్ న్యూస్ (నవంబర్ 25) : రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని గ్రామాలలో పోటీచేసి అత్యధిక స్థానాలను గెలిచి బీజేపీ సత్తా చాటాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు గోగిరెడ్డి లచ్చిరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు నూకం ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు...రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిందన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతోనే పంచాయతీలలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. సమావేశంలో బీజేపీ రాష్ట్ర నాయకులు వెంకట్ రెడ్డి, జిల్లా నాయకులు దన్నే భాషయ్య, మారగోని శ్రీశైలం, పాండాల జంగయ్య గౌడ్, చివిరాల పాండు, మండల ప్రధాన కార్యదర్శి వెదిరే జగదీశ్వర్ రెడ్డి, కారింగ్ రాజు గౌడ్, పిఏసిఎస్ డైరెక్టర్ జనార్దన్ రెడ్డి, నాయకులు తాళ్ల శ్రీనివాస్ గౌడ్, యాట రమేష్, శ్రీశైలం యాదవ్, అనిరెడ్డి వెంకట్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, పూర్ణచందు, ఐలయ్య, సందీప్, రవీందర్, లక్ష్మీపతి, శేఖర్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా ఎదగడమే ప్రభుత్వ ధ్యేయం మహిళల సహకారంతోనే అభివృద్ధి సాధ్యం

**ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**






ఆమనగల్లు, మేజర్ న్యూస్ (నవంబర్ 25) మహిళలు ఆర్థికంగా ఎదగడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని శ్రీ లక్ష్మీ గార్డెన్ లో ఆమనగల్లు, మాడుగుల, తలకొండపల్లి, కడ్తాల్ మండలాల పొదుపు సంఘాల సభ్యులకు రెండు కోట్ల 35 లక్షల 72 వేల రూపాయల వడ్డీ లేని రుణాల చెక్కును ఆయన మార్కెట్ చైర్మన్ యాట గీతా నరసింహ, జడ్పీ సీఈవో కృష్ణారెడ్డిలతో కలిసి మహిళా సంఘాల సభ్యులకు అందజేశారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రుణాలతో వారి వ్యాపార విస్తరణ, స్వయం ఉపాధి పెంపకం కు తోడ్పాటునందించి గ్రామీణ ఆర్థిక వ్యవస్థను ప్రభుత్వం బలోపేతం చేస్తుందన్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం మహిళల సాధికారత కోసం అనేక పథకాలను ప్రారంభించి వారి ఆర్థిక స్థిరత్వాన్ని పెంచడమే లక్ష్యంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. మహిళలతో పాటు అన్ని వర్గాల ప్రజల ఆర్థిక అభివృద్ధికి పాటుపడుతున్న ప్రభుత్వానికి స్థానిక ఎన్నికలలో మద్దతుగా నిలవాలని ఆయన కోరారు. గ్రామీణ మహిళ స్వయం సహాయక సంఘాలకు కోట్లాది రూపాయల వడ్డీ లేని రుణాలు అందించి వారి ఆర్థిక, సాధికారతకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన చెప్పారు ,అన్ని రంగాలలో మహిళలు ముందున్నారని మహిళల సహకారంతో నేఅభివృద్ధి సాధ్యమని ఆయన వివరించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, తలకొండపల్లి పిఏసిఎస్ చైర్మన్ కేశవరెడ్డి, కాంగ్రెస్ నాయకులు పిసిసి సభ్యుడు శ్రీనివాస్ గౌడ్, శ్రీ పాతి శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడుయాట నరసింహ, గూడూరు శ్రీనివాస్ రెడ్డి, శ్రీశైలం,ప్రభాకర్ రెడ్డి, హనుమ నాయక్, వేణు పంతులు,జగన్, ఖాదర్, విజయ్, శ్రీను నాయక్, కుమార్ గౌడ్, వెంకటేష్, సుధాకర్, మహేష్, షాబుద్దీన్, శివలింగం, జాంగిర్ అలీ, తాసిల్దార్ మహమ్మద్ ఫయాం ఖాద్రి, ఎంపీడీవో లు కుసుమ మాధురి, సుజాత, ఆమనగల్లు మున్సిపల్ కమిషనర్ శంకర్,డిపిఎం యాదయ్య, ఏపీఎం లు నీరజ, రామస్వామి,ఆయా మండలాల అధికారులు, ఐకెపి సిబ్బంది, మండల మహిళా సమాఖ్య సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

# యాభై శాతం ఉన్న జనాభాలో బీసీలకు అన్యాయం

▸▸ సవరించి బీసీలకు న్యాయం చేయాలి ▸▸ లేమూరు గ్రామస్తులు ఎంపీడీవోకు వినతి ▸▸ సర్పంచ్ జనరల్ మహిళకు కేటాయించాలి ఆర్డీవోకు వినతి

కందుకూరు, మేజర్‌న్యూస్(నవంబర్ 25):స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు అన్యాయం చేస్తూ గ్రామపంచాయతీలో 50 శాతం బీసీ జనాభాకు ఒక వార్డు కేటాయించడం అన్యాయమని లేమూర్ గ్రామస్తులు బండ అంజనేయులు, ఎడ్ల నారాయణలు ఆవేదన చెందారు.మంగళవారం మండలంలోని లేమూరు గ్రామస్తులు ఎంపీడీవోకు వినతిపత్రం అందించారు. చట్టప్రకారం గ్రామపంచాయతీ ఎన్నికల్లో బీసీలకు న్యాయం చేయాలని కోరారు.

★ గ్రామ సర్పంచ్‌గా జనరల్ మహిళకు కేటాయించాలని ఆర్డీవోకు వినతిప్రతం అందించారు. 2001 సంవత్సరం నుండి 4 దపాలుగా బీసీ మహిళ, జనరల్, బీసీ జనరల్, ఎస్సీ జనరల్‌కు కేటాయించారని కానీ మరొక్కసారి జనరల్ కేటాయించడం మహిళలకు అన్యాయం చేసినట్లు అవుతుందని తెలిపారు. రొటేషన్‌లో జనరల్ మహిళకు కేటాయించాలని వారు కోరారు.

# పామ్ ఆయిల్ సైన్స్, ఆరోగ్యం, ఆవిష్కరణ, స్థిరత్వం అంశంపై సెమినార్ సెషన్

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: కోల్‌కతాలోని గోల్‌పార్క్‌లోని రామకృష్ణ మిషన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కల్చర్ లో కోల్‌కతాలోని మలేషియా పామ్ ఆయిల్ కౌన్సిల్ సహకారంతో జాదవ్‌పూర్ విశ్వవిద్యాలయం మద్దతుతో ఆయిల్ టెక్నాలజిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, తూర్పు జోన్, "కొవ్వులు, నూనెలు, ఆహారం అనుబంధ పరిశ్రమలలో ఉద్భవిస్తున్న స్థిరమైన ప్రక్రియ సాంకేతికతలు ఉత్పత్తులు" ( 2025) పై 80వ వార్షిక సమావేశం అంతర్జాతీయ సమావేశంలో భాగంగా ఒక సెమినార్ సెషన్ నిర్వహించింది."పామ్ ఆయిల్‌ను ఆవిష్కరించడం: సైన్స్, సొసైటీ, ఆవిష్కరణ, స్థిరత్వం ముందుకు సాగడం" అనే అంశంపై జరిగిన సెమినార్ సెషన్, ప్రపంచంలోని అత్యంత చర్చనీయాంశ మైన వ్యవసాయ వస్తువులలో ఒకదానికి స్పష్టత, ఆధారాల ఆధారిత అంతర్దృష్టి

సూర్య
13
బుధవారం
26 నవంబర్

## గ్రామ పంచాయతీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్ల పూర్తి జెడ్పి సీఈవో కృష్ణారెడ్డి

ఆమనగల్లు, మేజర్ న్యూస్ (నవంబర్ 25 ): త్వరలో జరగనున్న గ్రామపంచాయితీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జెడ్పీ సీఈవో కృష్ణారెడ్డి చెప్పారు. మంగళవారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయాన్ని ఆయన తనిఖీ చేశారు, అనంతరం ఆయన మాట్లాడుతూ మండల పరిషత్ అధికారులు గ్రామపంచాయతీ ఎన్నికలను పకడ్బందీగా,ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా నిర్వహించేందుకు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని జిల్లా పరిషత్ సీఈవో సిహెచ్ కృష్ణారెడ్డి సూచించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో భద్రపరిచిన గ్రామ పంచాయతీల ఎలక్షన్ కు సంబంధించిన మెటీరియల్ ను ఎంపీడీవో కుసుమ మాధురి తో కలిసి పరిశీలించి తగు సూచనలు, సలహాలు అందజేశారు.



# పంచాయతీ ఎన్నికల వేళ..ఆశావాహుల్లో గుబులు

**మూడో విడతలో మాడ్గుల మండల జి.పి పాలకవర్గ ఎన్నికలు** **ప్రచారానికి చాల టైమ్ దొరికిందన్న సంతోషం ఒకవైపు.. ప్రలోభాలు తడిసి మోపడయ్యేట్లుందన్న బెంగ మరోవైపు.. ఆశావాహుల్లో ఓకింత గుబులు**




మాడ్గుల, మేజర్ న్యూస్ (నవంబర్ 25): తెలంగాణలో గ్రామపంచాయతీల సర్పంచ్ లు, వార్డుసభ్యుల ఎన్నికలకు సంబంధించి మూడు విడతల్లో ఎన్నికల నిర్వాహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం మంగళవారం సాయంత్రం నోటిఫికేషన్ విడుదల చేసింది. కాగా రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం రెవెన్యూ డివిజన్ పరిధిలోని మాడ్గుల మండలంలో సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు మూడో విడతలో జరుగనున్నాయి. ఇందులో భాగంగా డిసెంబర్ 3 నామినేషన్ల ప్రక్రియ మొదలై డిసెంబర్ 17న పోలింగ్ జరుగనుంది. అయితే సాధారణ ఎన్నికల బరిలో మండల వ్యాప్తంగా సర్పంచ్ లు, వార్డు సభ్యుల స్థానాలకు పోటీ చేయాలనుకుంటున్న ఆశావాహులకు ప్రజలను మచ్చిక చేసుకొని ఓట్లు రాబట్టుకోవడానికి సమయం చాల దొరికిందన్న ఆనందం ఒకవైపు కాగా గ్రామాలలో ఓటర్ల ప్రసన్నం కొరకు ప్రలోభాలకు ఖర్చు తడిసి మోపడవుతుందన్న బెంగ మరోవైపు ఆశావాహుల్లో నెలకొన్నట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా అనేక అవరోధాలు తొలిగి గ్రామపంచాయతీ పాలకవర్గాల ఎన్నికకు ఎన్నికల సంఘం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం పట్ల స్థానికుల్లో ఆనందం వ్యక్తమవుతున్నది.




## యువకుడి ప్రాణం తీసిన చేపల వేట



జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్ 25): చేపల వేట కోసం వెళ్ళి యువకులు తమ ప్రాణాలను పోగొట్టుకుంటున్నారు. జల్ పల్లి పెద్ద పెద్ద చెరువులో చేపలు పట్టేందుకు వెళ్లిన యువకుడు మూర్ఛతో ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందాడు. ఈ సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పహాడి షరీఫ్ ఎస్సై లక్ష్మయ్య, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. తమిళనాడు రాష్ట్రానికి చెందిన శాంతుల అంజమ్మ, శ్రీను జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీకి వచ్చి స్థిరపడి, సబిత ఇంద్రారెడ్డి కాలనీలో నివాసం ఉంటున్నారు. వారికి ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. వారి కుమారుడు శాంతుల మహేందర్(23) రాళ్లు కొట్టుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈనెల 25న ఉదయం 9 గంటలకు మహేందర్ తన తల్లి వద్ద 20రూపాయలు తీసుకొని, అదే కాలనీకి చెందిన రాజేష్ తో కలిసి జల్ పల్లి పెద్ద చెరువులో చేపలు పట్టేందుకు వెళ్లారు. చేపలు పడుతున్న మహేందర్ మూర్ఛతో ప్రమాదవశాత్తు చెరువులో పడిపోయాడు. అతని వెంట ఉన్న స్నేహితుడు రాజేష్ వెంటనే మహేందర్ కుటుంబ సభ్యులకు, స్థానికులకు సమాచారం అందించాడు.వెంటనే చెరువు వద్దకు చేరుకున్న కుటుంబ సభ్యులు, స్థానికుల ద్వారా మహేందర్ కోసం చెరువులో వెతక సాగారు. విషయం తెలుసుకున్న స్థానిక పహాడి షరీఫ్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని, డిఆర్ఎఫ్, అగ్నిమాపక సిబ్బంది సహాయంతో చెరువులో పడ్డ యువకుడిని బయటికి తీసి సిపిఆర్ చేశారు. కానీ అప్పటికే యువకుడు మృతి చెందాడని నిర్ధారణ కావడంతో, పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. అనంతరం మృతుని తల్లి అంజమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

## ఎందరో మహనీయుల త్యాగఫలంతో ఎర్రజెండా భారత్‌లో నిలబడగలిగింది

**రంగారెడ్డి జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు కొంతం మాధవ రెడ్డి**





ఆదిభట్ల, మేజర్ న్యూస్,( నవంబర్ 25 ) : ఎర్రజెండా పార్టీ వందేళ్ల పండగను ఘనంగా నిర్వహించుకోవాలని రంగారెడ్డి జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు కొంతం మాధవరెడ్డి పిలుపునిచ్చారు. భారత గడ్డపై ఎర్రజెండా అడుగుపెట్టి 100 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం ఆదిభట్ల మున్సిపాలిటి పరిధిలో కరపత్రాలు పంపిణీ చేసి, పోస్టర్లను అతికించారు.అనంతరం మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా మాధవరెడ్డి మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగఫలంతో ఎర్రజెండా భారత్ లో నిలబడగలిగిందని అన్నారు.ఎర్రజెండా వందేళ్ల పండగలో ప్రతి ఒక్క కార్యకర్త పాలు పంచుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో పండగ వాతావరణాన్ని తీసుకొచ్చి, ఎర్రజెండా వీరుల త్యాగాలను తెలియజెప్పాలన్నారు. త్యాగధనుల పోరాట స్ఫూర్తిని ప్రజల్లో రగిలించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రైతు నాయకులు ఎం.బాలయ్య, ఎస్కే ముజీబ్, బి.నిర్మల, సీపీఐ నాయకులు ఆర్.అండాలు, అంజమ్మ, పద్మ, సత్తమ్మ, ఫర్వీన్, సోని, రాణి, కల్పన తదితరులు పాల్గొన్నారు.

## రైతులు కొనుగోలు కేంద్రాలలోనే పత్తి విక్రయించాలి : ఏ డి ఏ శోభారాణి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (నవంబర్ 25) రైతులు పండించిన పత్తిని దళారీలకు అమ్మకుండా కొనుగోలు కేంద్రాల్లో విక్రహించి గిట్టుబాటు ధర పొందాలని ఆమనగల్లు ఏడిఏ శోభారాణి కోరారు. మంగళవారం ఆమె ఆమనగల్లు మండలంలోని ఆకుతోటపల్లి పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఏవో పెద్ది శ్రీనివాస్ గౌడ్ తో కలిసి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె పత్తి విక్రయానికి వచ్చిన రైతులతో మాట్లాడి వారి సమస్యలను, కొనుగోలు విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కొనుగోలు కేంద్రంలో విక్రయ విధానాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విక్రయ కేంద్రాల లోనే రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుందని, దళారీలు తక్కువ ధరకు కొనుగోలు చేస్తారని వారికి అమ్మి నష్టపోవద్దని వివరించారు. కార్యక్రమంలో మార్కెట్ సూపర్వైజర్ రాజేశ్వరి, సిసిఐ అధికారి రాజీవ్, రైతులు పాల్గొన్నారు.

## సర్వే నంబర్ 159లో మా భూమిని బాస్కర్ రెడ్డి కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నాడు : భూ బాధితులు





తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( నవంబర్ 25 ) : తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి సర్వే నెంబర్ 159లోని తమ భూమిని భాస్కర్ రెడ్డి అనే వ్యక్తి కబ్జా చేసేందుకు యత్నిస్తున్నారని స్థానిక భూ బాధిత మహిళలు ఆరోపించారు. తమ తాతల కాలం నుంచి సర్వే నంబర్ 159లో గల ఈ భూమిని తామే సాగు చేసుకుంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.సర్వే నెంబర్ 159లోని తమ భూమిలో మంగళవారం రోజున దౌర్జన్యంగా కడీలు పాతేందుకు భాస్కర్ రెడ్డి యత్నించారన్నారు.దాన్ని గమనించిన భూ బాధిత రైతులు కడ్డీలు పాతడాన్ని అడ్డుకున్నారు. దీంతో కాసేపు ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకుంది.సంఘటన స్థలానికి రంగప్రవేశం చేసిన పోలీసులు పలువురిని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.అనంతరం మళ్లీ కడీలు పాతేందుకు యత్నించిన వ్యక్తులను మహిళలు అడ్డుకున్నారు.ఈ సందర్భంగా బాధిత మహిళలు మాట్లాడుతూ తమ భర్తలను పోలీసులు తీసుకెళ్లడం బాధాకరమని అన్నారు. ఎన్నో ఏళ్లుగా 159 సర్వే నెంబర్‌లోని భూమి తమ పేర్లపై ఉందని తెలిపారు.ఈ భూమిలో ఎలాంటి నాలా కన్వర్షన్ జరగలేదన్నారు. ఇప్పుడు కబ్జాకు యత్నిస్తున్న భాస్కర్ రెడ్డి 240 గజాల భూమి తనదని చెబుతుండటం హాస్యాస్పదమన్నారు. ప్లాటింగ్ జరగని భూమిలో ఆయనకు ప్లాట్ ఎలా ఉందో చెప్పాలన్నారు. సర్వే నెంబర్ 159, సర్వేనెంబర్ 201 పక్కపక్కనే ఉంటాయని, రెండింట్లో సర్వే చేసి భూమి ఎవరిదైతే వారు తీసుకుందామని వారు తెలిపారు.ఈ భూమి విషయంలో పోలీసులు కబ్జాదారులవైపు కొమ్ముకాయడం దారుణమని అన్నారు.సివిల్ మ్యాటర్‌లో పోలీసులు తలదూర్చడమేంటని బాధిత మహిళలు ప్రశ్నించారు.

## గీతంలో మోహినియాట్టం పుస్తక పరిచయం

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: హైదరాబాదు లోని గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్ హెచ్ఎస్) మంగళవారం 'మోహినియాట్టం: ఎ రీడర్, 1%ఽ%2 ప్రతులను' పరిచయం చేయడానికి వర్చువల్ కార్యక్రమాన్ని నిర్వహించింది. ప్రపంచ నలుమూలల ఉన్న ప్రఖ్యాత ప్రొఫెసర్లు, పరిశోధకులు దాదాపు 50 మంది ఇందులో పాల్గొన్నారు. జీఎస్ హెచ్ఎస్ లోని లలిత, ప్రదర్శన కళల విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ మైథిలి మరాట్, ఐఐటీ భువనేశ్వర్ లోని మానవతావాద అధ్యయన విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కావ్య కృష్ణ ఈ పుస్తకానికి సంపాదకీయం వహించారు. తొలుత, జీఎస్ హెచ్ఎస్ డైరెక్టర్ డాక్టర్ శామ్యూల్ తరు, నృత్య పరిశోధన యొక్క పరిధిని సాంకేతికత, సౌందర్యశాస్త్రం దాటి విస్తృతం చేయవలసిన అవసరాన్ని నొక్కి చెప్పారు. జాతీయవాదం, వలసవాదానంతర, ఇతర సామాజిక-రాజకీయ చట్రాలతో దానిని అన్వేషించాల్సిన అవసరం ఉందన్నారు.

## ఆడపిల్ల వివాహానికి రూ.25 వేల ఆర్థిక సహాయం

బాలాపూర్, మేజర్ న్యూస్ (నవంబర్ 25): ఆపన్నహస్తం అందిస్తూ పేదల పట్ల మానవత్వాన్ని చాటుకున్న కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, ఎఐసీసీ విచార్ విభాగ్ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి.మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఓల్డ్ అల్మాస్‌గూడ గ్రామానికి చెందిన నిరుపేద దళిత దంపతులు గండి నరసింహ కీర్తిశేషులు.. గండి కమలమ్మ పెద్ద కుమార్తె ప్రియాంక వివాహానికి ఆయన రూ.25,000 ఆర్థికసహాయం అందించారు.వారి ఇంటికి ప్రత్యక్షంగా వెళ్లి సహాయాన్ని అందజేసిన రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. పేదల ఇల్లల్లో సంతోషం వెల్లువెత్తితేనే సమాజం ముందుకు సాగుతుంది. అవసరంలో ఉన్న కుటుంబాలకు తోడుగా నిలవడం మన కర్తవ్యము అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ గౌడ్, దర్శన్ తదితరులు పాల్గొన్నారు.



# చీరలతో చీప్ ట్రిప్స్ రాజకీయం చేస్తున్న కాంగ్రెస్

- దోచుకో, దంచుకో, దాచుకో చందంగా నియోజకవర్గం పరిపాలన
- బి ఆర్ ఎస్ కార్యకర్తలు ధైర్యంగా ఉండండి
- స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయండి
- యాచారం ముఖ్య కార్యకర్తల సమావేశంలో మంచి రెడ్డి కిషన్ రెడ్డి పిలుపు



యాచారం, మేజర్ న్యూస్ (నవంబర్ 25): చీర, సారె అంటూ మహిళలను మభ్యపెట్టడానికి కాంగ్రెస్ ప్రభుత్వం చీప్ రాజకీయం చేస్తుందని, కేవలం ఓట్ల కోసం తెరపై కి చీరల పంపిణీ చౌకబారు పథకాన్ని ముందు వేసుకొని ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నం చేస్తుందని బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఇబ్రహీంపట్నం మాజీ శాసనసభ్యులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆరోపించారు. మంగళవారం యాచారం మండల కేంద్రంలోని సాయి శరణం గార్డెన్ లో బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల పార్టీ అధ్యక్షుడు కర్నాటి రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంచి రెడ్డి కిషన్ రెడ్డి హాజరై మాట్లాడుతూ... బి ఆర్ ఎస్ హయాంలో తెచ్చిన పథకాలకు, అభివృద్ధి పనులకు పేరు మార్చి కాంగ్రెస్ ప్రభుత్వం పబ్బం గడుపుకుంటుందని, వారు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి సక్రమంగా నిర్వర్తించడం లేదని, పండుగలన్నీ గడిచాక చీరల పంపిణీ కార్యక్రమం తెరపైకి తెచ్చి, చౌకగా స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్లు దండుకోవడానికి ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. టిఆర్ఎస్ కార్యకర్తలు గుండె నిండ ధైర్యంతో ఉండాలని, రిజర్వేషన్ ప్రక్రియలో బీసీలకు అన్యాయం చేస్తుందన్నారు. బూటక మాటలు చెప్పి బురిడీ కొట్టిం చాలను కుంటుందని, కార్యకర్తలు ప్రజల్లో అవగాహన పెంచాలని, వారి పథకాల అమలులో లోపాలను ప్రశ్నించాలని పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో టిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థులను ఉత్తేజవంతమైన, పార్టీ కోసం పని చేసిన, జనాదరణ ఉన్న అభ్యర్థులను ఎంచుకోవాలని తెలిపారు. కార్యకర్తలు రెట్టించిన ఉత్సాహంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో పనిచేయాలని, మండలంలో అధిక సీట్లు టిఆర్ఎస్ కైవసం కావాలని, అందుకోసం ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలని కోరారు. నేడు నియోజకవర్గంలో పరిపాలన అస్తవ్యస్తంగా తయారైందని, అధికారం వచ్చి రెండేళ్లు అయితే, పది సంవత్సరాలు వెనకకు నెట్టి వేయబడ్డామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల అభివృద్ధి పక్కకు పెట్టి, ప్రజల సొమ్మును దోచుకోవడానికి పెద్ద ఎత్తున ప్రయత్నం జరుగుతుందని, దోచుకో, దంచుకో, దాచుకో అన్న చిన్నంగా పరిపాలన సాగుతుందని, ఇలాంటి దౌర్భాగ్యమైన పరిస్థితి ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ప్రజలు మోస్తున్నారని ఆరోపించారు. ఏ విషయంలో నిబద్ధతలేని నాయకుడిని ఎన్నుకు న్నామని ప్రజలు ఆవేదన వ్యక్తపరుస్తున్నారని తెలిపారు. ఫార్మ భూ సేకరణ లో నీతులు చెప్పిన నేతలు ఇప్పుడు ఏమయ్యారో చెప్పాలని ప్రశ్నించారు. అనంతరం రాబోవు కాలంలో ప్రజలు మళ్లీ తమకు పట్టం కడతామన్న నమ్మకాన్ని కార్యకర్తలతో వివరిస్తూ, గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ కార్యదర్శి పాచ్చ భాష, పిఎసిఎస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, నంది వనపర్తి మాజీ సర్పంచ్, టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు డాక్టర్ రాజు నాయక్, సీనియర్ నాయకుడు పరికిషన్ రెడ్డి, లిక్కి నర్సింహారెడ్డి, చిన్నోళ్ల యాదయ్య, మాజీ జెడ్పిటిసి రామ చంద్రయ్య, మాజీ సర్పంచులు సుభాని, హాబి బుద్దీన్, జగదీష్, శంకర్ నాయక్, సత్య పాల్, మాజీ ఎపిటిసి లు, అన్ని గ్రామాల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణను బలోపేతం చేయడం, విద్యార్థుల్లో సామాజిక బాధ్యతను పెంపొందించడంలో సెయింట్ పాల్స్ కాలేజ్ ముందడుగు




తుర్కయంజాల్, మేజర్ న్యూస్, ( నవంబర్ 25 ) : హరిత, స్థిరమైన భవిష్యత్తే ధ్యేయంగా పర్యావరణ పరిరక్షణకు సెయింట్ పాల్స్ కాలేజీ ఆఫ్ ఫార్మసీ ముందుకొచ్చింది.మంగళవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని సెయింట్ పాల్స్ కాలేజ్ యాజమాన్యం ఈసీజీ ఫౌండేషన్‌తో కలిసి మొక్కలు నాటే కార్యక్రమమును చేపట్టారు.సుమారు 2వేల మందికి పైగా విద్యార్థులు, 200 మంది అధ్యాపకులు, ఈసీజీ వాలంటీర్లు కలిసి 10వేలకు పైగా మొక్కలను నాటారు.ఈ కార్యక్రమానికి హాజరైన రిటైర్డ్ ఐఏఎస్ డా.లక్ష్మీకాంతం,బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్ గారెట్ విన్ ఓవెన్, రిటైర్డ్ ఐఏఎస్ అజయ్ మిశ్రా, ఐఎఫ్ఎస్ డా.బి.ప్రభాకర్, ప్రొ.డా.జీవీ ప్రకాశ్, సెయింట్ పాల్స్ కాలేజ్ ప్రిన్సిపల్ డా.కిరణ్మయి, డైరెక్టర్లు రాఘవరెడ్డి, సుధీర్ కొట్ల మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా చేపట్టిన మొక్కలు నాటే కార్యక్రమం విజయవంతమైందని అన్నారు. పర్యావరణ పరిరక్షణను బలోపేతం చేయడం, విద్యార్థుల్లో సామాజిక బాధ్యతను పెంపొందించడంలో సెయింట్ పాల్స్ కాలేజ్ ముందడుగు వేసిందని కొనియాడారు.పర్యావరణ సంరక్షణలో యువత పాత్ర ఎంతో ముఖ్యమని వక్తలు సూచించారు.

## మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల పంపిణీ



శంషాబాద్, మేజర్ న్యూస్ (నవంబర్ 25) : శంషాబాద్ మండల పరిషత్ కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో 932 స్వయం సహాయక మహిళా సంఘాలకు (ఎస్ హెచ్ జీఎస్) 1,06,29,376/- రూపాయలు ఒక కోటి ఆరు లక్షల ఇరవై తొమ్మిది వేల మూడు వందల డెబ్బై ఆరు రూపాయల వడ్డీ లేని రుణాలను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ... మహిళలు తమ ఆర్థిక కార్యకలాపాలను మెరుగుపరచుకోవడానికి, కొత్త వ్యాపారాలు ప్రారంభించడానికి కుటుంబ ఆర్థిక స్థితిని బలోపేతం చేయడానికి ఈ వడ్డీ లేని రుణాలు ఎంతగానో తోడ్పడతాయని తెలిపారు. మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని, ఈ రుణాలు మహిళలు ఆర్థికంగా స్వతంత్రులుగా ఎదగడానికి ఒక గొప్ప అవకాశం అని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మెన్ వేణుగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ ముద్దం మల్లారెడ్డి, ప్రభుసాగర్, ఎంపీడీవో మున్ని, ఎమ్మార్వో, డైరెక్టర్ శ్రీకాంత్ గౌడ్ స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



## తల్లోజు బ్రహ్మాచారికి ముఖ్యమంత్రి సహాయ నిధి

-"పేదల పాలిట వరం సీఎం రిలీఫ్ ఫండ్" -"బాధితునికి చెక్కు అందజేసిన కాంగ్రెస్ నేతలు"



బాలాపూర్, మేజర్ న్యూస్ (నవంబర్ 25):పేదలకు ఆపత్కాలంలో అండగా నిలిచే సీఎం రిలీఫ్ ఫండ్ నిజమైన వరప్రసాదం అని కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్, ఇందిరమ్మ కమిటీ కోఆర్డినేటర్ బావోజు సిద్దేశ్వర చారి అన్నారు. మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీ చైతన్య పాఠశాల వెనుక నివాసం ఉంటున్న తల్లోజు బ్రహ్మాచారి సీఎం సహాయ నిధి నీ బాధితునికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం తల్లోజు బ్రహ్మాచారికి సీఎం సహాయ నిధి నీ రూ.60,000 చెక్కును సిద్దేశ్వర చారి తోపాటు కాంగ్రెస్ నాయకుల చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా సిద్దేశ్వర చారి మాట్లాడుతూ..కష్టకాలంలో పేదల ప్రాణాలకు దిక్సూచిగా నిలుస్తున్న ఈ నిధి వేలాది కుటుంబాలను ఆదుకుంటోందినీ అన్నారు. అవసరమైన ప్రతి నిరుపేద వ్యక్తి కీ సీఎం రిలీఫ్ ఫండ్ చేరేలా మా వంతు కృషి చేస్తాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు కాట్నే పద్మశ్రీ, ఇందిరమ్మ కమిటీ కోఆర్డినేటర్లు ఆలే శ్రీనివాస్, కుతాడి సుధాకర్, యువకాంగ్రెస్ నాయకులు శ్యామ్, వినోద్, రమేష్, శ్రీకాంత్, శివానంద, రాము, వెంకటేష్, శివ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## బడంగ్‌పేట్ సిరిపురం యాదయ్య క్రీడా ప్రాంగణంలో క్రీడలు

పిల్లల్లో శారీరక-మానసిక చైతన్యం కోసం క్రీడలు అత్యవసరం: పారిజాత నర్సింహా రెడ్డి





బాలాపూర్, మేజర్ న్యూస్ (నవంబర్ 25): సిరిపురం యాదయ్య క్రీడా ప్రాంగణంలో 40 స్కూల్ పిల్లలతో క్రీడాలు నిర్వహించారు.

మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్లో సిరిపురం యాదయ్య క్రీడా ప్రాంగణంలో మధుకర్ రెడ్డి స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ, కోకో పోటీలకు విద్యార్థుల నుంచి విశేష స్పందన లభించిందినీ పేర్కొన్నారు. దాదాపు 40 స్కూళ్ల నుండి ఎంపికైన విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.ఈ కార్యక్రమానికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పిల్లలు చిన్న వయస్సులోనే క్రీడలను అలవాటు చేసుకుంటే శారీరకంగా, మానసికంగా చురుకుదనం పెరుగుతుంది అన్నారు. క్రీడలు వ్యక్తిత్వ వికాసానికి పునాది నీ తెలిపారు. ఇటువంటి పోటీలు విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపుతాయి అని పేర్కొన్నారు. అనంతరం పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను విచ్చేసిన అతిధుల చేతిల మీదగా అందజేశారు.ఈ కార్యక్రమంలో మీర్ పేట్ సీఐ శంకర్ నాయక్, ఎస్ఐ సారంగపాణి, మాజీ కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, నాయకులు రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, బొల్లపల్లి కుమార్, సూర్ణగంటి విజయ్, మధుకర్, మాధవి, సిబ్బంది నార్య, శంకర్, తదితరులు పాల్గొన్నారు.